28. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 292 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

- సమస్యలను పర్యవేక్షించేందుకు రాజ్‌నాథ్ నేతృత్వంలో కమిటీ
- పెట్రో ధరలపై ఎక్సైజ్ సుంక్ తగ్గించిన కేంద్రం
- పెట్రోల్‌పై రూ.13, డీజిల్‌పై 10 తగ్గిస్తూ ఆదేశం

**న్యూఢిల్లీ,మార్చి 27 వెలుతురు:**
పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న 2 లో..



## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

- యాత్రను ప్రారంభించిన గవర్నర్ శుక్లా
- బందోబస్తు పర్యవేక్షించిన సిపి సజ్జనార్

**హైదరాబాద్,మార్చి 27 వెలుతురు:**
హైదరాబాద్ నగరంలో శ్రీరామ నవమి శోభాయాత్రను గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు. సీతారాంబాగ్ ఆలయం నుంచి సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వరకు ఇది కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవాన్ని ఘనంగా 2 లో..





# కమనీయం.. సీతారామ కల్యాణం

మిథిలా మండపంలో కన్నుల పండువగా కళ్యాణోత్సవం

- పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన సిఎం దంపతులు
- రామనామంతో మార్మోగిన భద్రాద్రి.. భారీగా హాజరైన ప్రజలు
- పలువురు మంత్రులు, ప్రముఖుల రాక



**భద్రాచలం,మార్చి 27 వెలుతురు:**
శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం కన్నులపండువగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణలతో రఘురాముడి కళ్యాణం రమణీయంగా సాగింది. రాములవారిని, సీతమ్మను మిథిలా మండపంలో వేంచేసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో భద్రాచలం వీధులు రామనామ స్మరణతో మార్మోగాయి. తెలంగాణ ప్రభుత్వం తరపున స్వామి వారికి సీఎం రేవంత్‌రెడ్డి, గీత దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల 2 లో..



## ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ

- మేడ్చల్ మునీరాబద్ వేదికగా పార్టీని వెల్లడిస్తా
- శ్రీరామనవమి రోజు కాబట్టి ప్రకటన చేస్తున్నా
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటన

**25న పార్టీ పేరును,జెండాను, ఎజెండాను ప్రకటిస్తా**

**నిజామాబాద్,మార్చి 27 వెలుతురు:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10గంటలకు నూతన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పార్టీ ప్రకటన చేయబోతున్నట్లు చెప్పారు. అదే రోజు పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తామన్నారు. శ్రీరామనవమి మంచి రోజు కాబట్టి ఇవాళ ప్రకటన చేస్తున్నట్లు చెప్పారు. యువత, మహిళలకు మా పార్టీలో మంచి స్థానం ఉంటుంది. ఇన్నాళ్లూ మగవాళ్లు ఏర్పాటు చేసిన పార్టీలను చూశారు. తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారని అన్నారు. ఈ మేరకు నూతన రాజకీయ పార్టీపై గతకొంతకాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు 2 లో..





## పశ్చిమాసియాలో ఘర్షణలు

- హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల
- తాజా పరిస్థితులపై సిఎంలో ప్రధాని మోడీ చర్చ

**న్యూఢిల్లీ,మార్చి27( వెలుతురు):**
పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై 2 లో..

## పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా నిర్ధిష్ట చర్యలు తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు

### బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
ఇరాన్ (పశ్చిమాసియాలో) యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొన్నప్పటికీ, మన దగ్గర పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా నిర్ధిష్ట చర్యలు తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన ధరలుపెరుగుతాయేమో, ఇంధన కొరత ఉంటుందేమో అని నిన్నటి వరకు ప్రజలు ఆందోళన చెందారు. అయితే ఎల్లప్పుడూ ప్రజల బాగోగుల గురించి ఆలోచించే మన ప్రధాని నరేంద్ర మోదీ గారు సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకూడదని, పెట్రోల్, డీజిల్ కొరత 2 లో..

## మహిళల గౌరవంపై దాడి బీజేపీ నేత సుబ్రహ్మణ్యన్ స్వామి వ్యాఖ్యలు ఖండనీయం

- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న నాయకత్వం నుంచే అవమానకర వ్యాఖ్యలు రావడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర సంకేతం. బీజేపీ సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యన్ స్వామి మహిళల వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయం. ఇవి కేవలం వ్యక్తిగత అభిప్రాయాలు కాదు, మహిళలపై ఉన్న వెనుకబడిన, అసభ్యమైన మనస్తత్వానికి స్పష్టమైన నిదర్శనం. దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. భద్రతపై అనిశ్చితి పెరుగుతోంది. న్యాయం ఆలస్యం అవుతోంది. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాల్సిన నాయకులు, మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట. ఇది పాలనలో వైఫల్యాన్ని మాత్రమే కాకుండా, విలువల పతనాన్ని కూడా ప్రతిబింబిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో, ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లాంబా ధైర్యంగా ముందుకు వచ్చి బీజేపీ వైఫల్యాలను నిర్భయంగా ప్రశ్నించడం అభినందనీయం. బాధిత మహిళల పక్షాన నిలుస్తూ, అన్యాయాలపై గళమెత్తుతూ ఆమె చూపుతున్న పోరాటస్ఫూర్తి దేశవ్యాప్తంగా మహిళలకు నూతన ధైర్యాన్ని ఇస్తోంది. ఆమె స్వరం కేవలం ఒక నాయకురాలి స్వరం కాదు, అది కోట్లాది భారత మహిళల ఆత్మగౌరవానికి ప్రతిధ్వని. మహిళల



గౌరవాన్ని కించపరచే ప్రతి ప్రయత్నాన్ని కఠినంగా ఖండించడం సమాజపు బాధ్యత. మహిళల గౌరవంపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి. మహిళల హక్కులను అవమానించడం అంటే భారత రాజ్యాంగాన్ని అవమానించడం. మహిళా కాంగ్రెస్ మహిళల గౌరవం, భద్రత, సమానత్వం కోసం పోరాటాన్ని మరింత బలంగా కొనసాగిస్తుంది. మహిళల గౌరవం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే అంశం కాదు. మహిళలపై దాడి జరిగితే, ప్రతిస్పందన మరింత కఠినంగా ఉంటుంది.

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

- మహిళా జడ్జీల పదోన్నతిపై దృష్టి సారించాలి
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్

**న్యూఢిల్లీ,మార్చి 27 వెలుతురు:**
కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని, ప్రధానంగా మహిళా జడ్జీల పదోన్నతిపై 2 లో..



## బండి సంజయ్ పాటల వీడియోలు విడుదల

- ఆర్ఎస్ఎస్ గీతాలను ఆలపించిన కేంద్ర మంత్రి
- సంగీత స్వరాలు సమకూర్చిన వందేమాతరం శ్రీనివాస్



2

## దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం

- నోయిడా జేవార్‌లో అందుబాటులోకి భారీ ఎయిర్‌పోర్టు
- నేడు ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి





**న్యూఢిల్లీ,మార్చి 27 వెలుతురు:**
దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ విమానాశ్రయం దేశ రాజధాని ప్రజలకు విమాన ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. ఈ ఎయిర్‌పోర్టును ప్రధాని మోడీ శనివారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం మాత్రమే ఉంది. ఒక్కోసారి కీలక సమయాల్లో ఒత్తిడిని తట్టుకోలేకపోతుంది. దీంతో ఎప్పటినుంచో మరో 2 లో..

## కోర్టుల్లో ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలి

దృష్టి సారించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు సిజెఐ గతవారం 25 హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకు లేఖ రాశారని సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. న్యాయవ్యవస్థలో జడ్జీల ఖాళీల భర్తీ విషయాన్ని, ధర్మాసనాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాల్సిన అవసరముందని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా కోర్టుల్లో మహిళా జడ్జీల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. కొలీజియం సిఫారసులను ఆలస్యం చేయవద్దని, ఖాళీ కానున్నాయని తెలిసిన వెంటనే వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన జడ్జీలకు సూచించారు. న్యాయరంగంలోని మరింత మంది మహిళలు వచ్చేలా న్యాయవ్యవస్థలో పెద్ద ఎత్తున సంస్థాగత మార్పులు చేపట్టాల్సి వుందని మార్చి8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. హైకోర్టు కొలీజియంలు జడ్జీల పదవుల భర్తీ కోసం ప్రతిభావంతులైన మహిళా జడ్జీలను మినహాయించకుండా, వారిని కేటాయించడం ఒక నిబంధనగా పరిగణించాలని అన్నారు. పదోన్నతి కోసం తమ పరిశీలన పరిధిని విస్తృతం చేయాలని, తమ రాష్ట్రాల్లోని, సుప్రీంకోర్టులో న్యాయవాదులుగా ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవ్యాదులను కూడా చేర్చుకోవాలని హైకోర్టు జడ్జీలకు సూచించారు. ప్రస్తుతం వివిధ హైకోర్టుల్లో పలువురు మహిళలు ప్రధాన జడ్జీలుగా విధులు నిర్వహిస్తున్నారని, పంజాబ్, హర్యానా హైకోర్టులో 18మంది మహిళా జడ్జీలు ఉన్నారని పేర్కొన్నారు. మద్రాస్, ముంబయి హైకోర్టుల్లో కూడా సుమారు 12మంది మహిళా జడ్జీలు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న న్యాయాధికారుల్లో మహిళలు సుమారు 36.3శాతం ఉన్నారని సిజెఐ పేర్కొన్నారు. ఇది ఒక సాధారణ గణాంకం కాదని, ఇది తరాల మార్పును ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యవస్థ పునాదిలోనే ఎక్కువ మహిళా భాగస్వామ్యం ఉన్నప్పుడు, అది అత్యున్నత న్యాయవ్యవస్థలో కూడా త్వరలోనే ప్రతిబింబిస్తుందని అన్నారు.

## హైదరాబాద్‌లో శ్రీరామనవమి శోభాయాత్ర

నిర్వహించడం అభినందనీయమన్నారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైందని.. ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు. శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. నల్లకుంటలోని పాత రామాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీపీ మాట్లాడారు. నగరంలో దాదాపు 339 ప్రాంతాల్లో శ్రీరామ నవమి సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సీతారాంబాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే శోభాయాత్రకు 3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం. అనుకున్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇతర పండుగలకు ప్రజలు సహకరించిన విధంగానే శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని సజ్జనార్ కోరారు.

## పశ్చిమాసియాలో ఘర్షణలు

చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల మఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖాండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ పాటల వీడియోలు విడుదల



**కరీంనగర్ వెలుతురు మార్చి 27:**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాడిన ఆర్‌ఎస్‌ఎస్ గీతాల వీడియోలు విడుదలయ్యాయి. గళమెత్తి పాడాలి, మాతృమూర్తి పదాల ముందర అనే రెండు పాటల వీడియోలను ఈరోజు కరీంనగర్ విడుదల చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(=ూూ) స్థాపించి శత వసంతాలు పూర్తయిన నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్ గీతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో బండి సంజయ్ ఈ గీతాలను ఆలపించారు. బండి సంజయ్ చిన్నప్పటి నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో పనిచేశారు. జాతీయవాదం, హిందుత్వ సిద్ధాంతాలను పూర్తిగా పుణికి పుచ్చుకున్న బండి సంజయ్ చిన్ననాటి నుండి పాడేవారు. పలు అంతర్గత సమావేశాల్లో, సభల్లో సంజయ్ దేశభక్తి గీతాలు పాడేవారు. ఈ నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్ శతవసంతాలు పూర్తయిన సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను సామాన్య ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సన్నిహితుల సూచించడంతో బండి సంజయ్ ఈ గీతాలను విడుదల చేశారు. నిన్న ఈ వీడియోలకు సంబంధించి ప్రోమో విడుదలైన కొన్ని గంటల్లో సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి. శుక్రవారం రోజున శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో వేలాది మంది భక్తులు, చిన్నారుల సమక్షంలో బండి సంజయ్ ఈ గీతాల వీడియోలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రచయిత ఆకుల నాగేశ్వర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఇంధనంపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గింపు

- ప్రధానికి చంద్రబాబు, లోకేశ్ అభినందనలు

**అమరావతి,మార్చి 27 వెలుతురు:**

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం తగ్గింపును ఏపీ స్వాగతిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్ల సమయంలో నాయకత్వ పటిమ బయటపడుతుందన్నారు. క్లిష్టపరిస్థితుల్లో దేశానికి స్థిరత్వం కల్పిస్తున్న మోదీ నేతృత్వం దేశానికి ఓ వరమన్నారు. అనేక దేశాలు ఇంధన ధరల భారం ప్రజలపై మోపుతున్నాయి. భారత్ మాత్రం ప్రజా ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకుంటోంది. ఇది ఎన్డీయే ప్రభుత్వ ప్రజా ప్రాధాన్యానికి నిదర్శనం అని చంద్రబాబు అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. పెట్రోల్, డీజిల్‌పై సుంకాలు తగ్గించిన ప్రధానికి మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలపై భారం పడకుండా ప్రధాని తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ సుంకం లీటర్ పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై పూర్తిగా రద్దు చేసినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే నిరూపించుకుందని అన్నారు.

# కమనీయం..సీతారామ కళ్యాణం



నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవంఅంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా స్టేడియంలోని మండపంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ ఘట్టం మొదలైంది. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యల శిరస్సుపై ఆలయ అర్చకులు జీలకర్ర, బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వహించారు. ఆలయ అర్చకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భద్రాద్రిలో జరుగుతున్న సీతారామయ్య కల్యాణాన్ని వీక్షించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి శ్రీరాముని భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రీరామ నామస్మరణతో మిథిలా స్టేడియం ప్రాంగణం మార్మోగింది. సీతారాముల కల్యాణం సందర్భంగా మిథిలా స్టేడియంతో పాటు రామయ్య దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో.. వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. లక్షల మంది భక్తులు ఆలయానికి చేరుకుని పెళ్లి వేడుకను కనులవిందుగా తిలకించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగలేటి సహా పలువురు ప్రముఖులు వేడుకలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి కుటుంబసమేతంగా సారపాక హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం రోడ్డుమార్గాన భద్రాద్రి రాములవారి ఆలయం వద్దకు వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామిఅమ్మవార్ల వివాహ మహోత్సవానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉదయం 11:35 నుంచి మధ్యాహ్నం 12:25 వరకు మిథిలా స్టేడియంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం సారపాక హెలిప్యాడ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరారు.

# పశ్చిమాసియా యుద్ధంతో ఇంధన సరఫరాలో సమస్యలు

నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. లీటరుకు రూ.10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పంపుల్లోనూ తగినన్ని పెట్రోల్, డీజిల్ స్టాక్‌లు ఉన్నాయని పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. వదంతులు నమ్మవద్దని, ప్యానిక్ కొనుగోళ్లకు పాల్పడవద్దని వినియోగదారులను కోరింది. దేశంలో ఇంధన కొరతను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ ల ఎగుమతిపై సుంకాన్ని విధించింది. అయితే, వీటి ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్షిస్తామని తెలిపింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ వివేక్ చతుర్వేది ప్రకటన చేశారు. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం, ముడి చమురు ధరలు పెరుగుదలతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నష్టాలను ఎదుర్కొంటున్నాయని వివేక్ చతుర్వేది పేర్కొన్నారు. వీటిని పూడ్చడానికే పెట్రోల్, డీజిల్‌లపై ఎక్సైజ్ డ్యూటీల్లో కోత విధించామన్నారు. వీటివల్ల వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరనప్పటికీ.. చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఊరట లభించనుంద న్నారు. ఈ చర్యల వల్ల వచ్చే పదిహేను రోజుల్లో రూ. ఏడు వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతుందన్నారు. మరోవైపు, ఎగుమతులను అరికట్టడానికి డీజిల్, ఏటీఎఫ్‌లపై అదనపు సుంకాలను విధించామని సీబీఐటీ ఛైర్మన్ పేర్కొన్నారు. వీటి వల్ల వచ్చే పదిహేను రోజుల్లో ప్రభుత్వానికి రూ.1500 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశీయంగా డీజిల్, ఏటీఫ్‌లు అందుబాటులో ఉంచడానికే ఈ చర్యలు తీసుకున్నామన్నారు.

# ఇక తెలంగాణ ఆడబిడ్డ పార్టీ



తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలి రావాలని కవిత పిలుపునిచ్చారు. జయశంకర్ పేరు పెట్టుకుంటామని చెప్పారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఒక ఆడబిడ్డగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను.. నిజామాబాద్ మట్టి మంచిది.. ఇక్కడ తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయామన్నారు. రోజూ ప్రజల అవస్థలు చూస్తున్నామని కవిత వ్యాఖ్యానించారు. కచ్చితంగా ఒక కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ మెచ్చేలా ఆ పార్టీ ఉండాలని అభిప్రాయపడ్డారు. సర్వోదయ తెలంగాణ రావాలని కవిత పేర్కొన్నారు. మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జల జాప్యానికి నేనే కారణం అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

# దేశంలో మరో అతిపెద్ద అంతర్జాతీయ విమనాశ్రయం

అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు నిర్మించాలని డిమాండ్ ఉంది. దీంతో కేంద్ర ప్రభుత్వం రూ.11,200 కోట్ల వ్యయంతో నోయిడాలోని జేవార్ ప్రాంతంలో రెండో అతిపెద్ద అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించింది. ఈ విమానాశ్రయాన్ని పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో నిర్మించారు. 3,900 మీటర్ల పొడవైన రన్‌వే.. ఏటా 12 మిలియన్ల ప్రయాణికులు ప్రయాణం చేసేలా అత్యంత అద్భుతంగా నిర్మించారు. తాజాగా ఓపెనింగ్‌కు సిద్ధమైంది. నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశ ప్రారంభం కానుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. అనంతరం టెర్మినల్‌ను మోడీ పరిశీలించనున్నారు. ఇక ఈ ఎయిర్‌పోర్టు ప్రారంభం కాగానే ఢిల్లీ విమానాశ్రయంలో ప్రయాణీకుల రద్దీ తగ్గి.. విమానాల సామర్థ్యం పెరుగుతుంది. మొదటి దశలో విమానాశ్రయం సంవత్సరానికి 12 మిలియన్ల (2 కోట్ల) మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. తదుపరి దశలలో ఈ సామర్థ్యాన్ని 70 మిలియన్ల (7 కోట్ల) మంది ప్రయాణికులకు విస్తరింపజేస్తారు. ఆధునిక నావిగేషన్ వ్యవస్థలు, ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, ఆధునిక లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. ఈ విమానాశ్రయం యమునా ఎక్స్‌ప్రెస్‌వే సమీపంలో ఉంది. మల్టీ-మోడల్ ట్రాన్స్‌పోర్ట్ హబ్‌గా రూపొందించారు. ఇది రోడ్డు, రైలు, మెట్రో, ఇతర ప్రాంతీయ రవాణా మార్గాల ద్వారా అద్భుతమైన కనెక్టివిటీని అందిస్తుంది. విమానాశ్రయం డిజైన్, ఘాట్‌లు, భవనాలు భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. అన్ని వాతావరణ పరిస్థితుల్లో 24 గంటల విమాన సర్వీసులను అందించనుంది. నేటి నుంచి రెండో అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుందని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన నోయిడా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. ఈ విషయాన్ని తెలియజేస్తున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. 'రేపు జేవార్ వద్ద మీ అందరినీ కలుస్తా' అంటూ రామ్మోహన్ నాయుడు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. దేశంలో విమాన ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోవడంతో ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణికుల తాకిడి విపరీతంగా పెరిగింది. దీంతో ఈ ప్రాంతాల్లో మరో నూతన అంతర్జాతీయ ఎయిర్ పోర్టును నిర్మించాలని భావించింది. మేరకు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం జేవార్‌లో నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసింది. అత్యాధునిక టెక్నాలజీ, హంగులతో దీన్ని నిర్మించారు. మార్చి 28న జేవార్‌లో ప్రారంభోత్సవానికి తేదీ సైతం ఖరారు చేశారు. ఈ కొత్త విమానాశ్రయం దేశ విమానాశ్రయ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా నిర్దిష్ట చర్యలు తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు



తలెత్తకుండా చూడడమే కాకుండా, వాటి ధరలు కూడా పెరగకుండా నిర్దిష్ట చర్యలు తీసుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ గారు మాత్రం పెట్రోల్ పై ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కి తగ్గించారు. అలాగే, డీజిల్ పై లీటరుకు రూ.10గా ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా తొలగించారు. దీంతో, ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలుపెరుగుతాయేమో అని ఆందోళనకు గురైన సమాన్య వినియోగదారులందరికీ భారీ ఊరట కలిగింది. ఒక్క పైసా కూడా ధరలు పెరగకుండా పన్నులు తగ్గించిన ప్రధాని నరేంద్ర మోదీ గారు, అసలు ఎలాంటి కొరత కూడా లేకుండా గల్ఫ్ ప్రాంతం నుంచి మన దేశానికి చమురు సరఫరా సాఫీగా జరిగేలా మన విదేశాంగ విధానాన్ని అమలు చేస్తున్నారు. గల్ఫ్ ప్రాంతం నుంచి ఇతర దేశాలకు చమురు సరఫరాలో ఆటంకాలు ఏర్పడ్డాయి. కొన్ని దేశాల్లో ఇంధన సంక్షోభం తలెత్తింది. కానీ ప్రధాని నరేంద్ర మోదీ గారి సమర్ధ నాయకత్వం, దూరదృష్టి, ఇరాన్ వంటి దేశాలతో ఉన్న సత్సంబంధాలు పెట్టుకునేటి వంటి విదేశాంగ విధానాన్ని అమలు చేయడం ద్వారా మన దేశంలో ఇంధన సంక్షోభం రాకుండా చేయగలిగారు. అయినప్పటికీ ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మన దేశంలోని ఆయిల్ కంపెనీలకు గల్ఫ్ నుంచి చమురును దిగుమతి చేసుకునే వ్యయం పెరిగింది. దాంతో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజల్ ధరలను పెంచుతాయేమో అనే కలవరం ప్రజలను వెంటాడింది. అయితే ఎల్లప్పుడూ ప్రజల బాగోగులకే ప్రధాన్యత ఇచ్చే మన ప్రధాని నరేంద్ర మోదీ గారు తక్షణమే స్పందించి, పెట్రోల్ పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించడమే కాకుండా డీజిల్ పై ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సామాన్యుల ప్రయోజనాలే ముఖ్యమని మరోసారి రుజువు చేసారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా ఉపశమనం కలిగించిన. అసలు ఇంధన కొరతే రాకుండా సామాన్యులకు పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉండేలా నిర్దిష్ట చర్యలు తీసుకున్న మన ప్రధాని నరేంద్ర మోదీ గారికి మనమంతా ధన్యవాదాలు తెలపుకోవాలి.

# వేదమంత్రోచ్చరణలతో శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణాన్ని స్వయంగా నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్ శర్మ

## శ్రీరామనవమి సందర్భంగా మంచాల గ్రామంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**మంచాల వెలుతురు మార్చి 27:**
శ్రీరామనవమి సందర్భంగా మంచాల గ్రామంలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచాల గ్రామంలోని శ్రీ హరిహర క్షేత్రంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గ్రామ పురోహిత వంశానికి చెందిన బ్రహ్మశ్రీ పేరూరు నరహరి శర్మ లీలావతి దంపతుల కుమారుడు శ్రీ ప్రసన్న కుమార్ శర్మ స్వయంగా వేదమంత్రోచ్చారణలతో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించబడే ఈ కళ్యాణోత్సవంలో ఈసారి స్వయంగా మంత్రాలు చదువుతూ తనదైన శైలిలో కళ్యాణాన్ని నిర్వహించిన ప్రసన్న కుమార్ శర్మ గారి సేవలు గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. చాలా రోజుల తర్వాత ఆయన



గ్రామంలో స్వయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధిలో కూడా ఆయన వ్యక్తిగతంగా ఎన్నో సేవలు అందిస్తున్నారని, కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తున్నారని గ్రామ ప్రజలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి, మాజీ ముఖ్యమంత్రి్. ూ. ఘుయిుంవనిష్ట్రుతీు =వ:స:స:ఎ గారి ఆత్మీయ శిష్యుడిగా ప్రసన్న కుమార్ శర్మ గుర్తింపు పొందారు. సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ, పార్టీ మారకుండా తనదైన శైలిలో నాయకుల మన్ననలు పొందుతున్నారని గ్రామస్థులు కొనియాడారు. జిల్లాకు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారిని తీసుకువచ్చిన తొలి వ్యక్తిగా కూడా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో హరిహర క్షేత్ర దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత అందరూ కలిసి సహకరించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ శర్మ మాట్లాడుతూ, తాను చిన్నప్పటి నుంచే పౌరోహిత్యంలో ఉన్నానని, భగవంతునిపై గాఢమైన భక్తి తనకు ఉందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటానని పేర్కొన్నారు. అంతేకాకుండా, సుమారు 16 సంవత్సరాల క్రితం ఇదే గ్రామంలో తన సొంత ఖర్చులతో ఒక ఎకరా స్థలంలో సుమారు రూ.1.27 కోట్లతో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయాన్ని నిర్మించి, దానిని శ్రీంగేరి శారదా పీఠం కు సమర్పించడం ఆయన సేవాభావానికి నిదర్శనం. ప్రస్తుతం ఆ దేవాలయంలో నిత్యపూజలు నిర్వహించబడుతున్నాయి. మొత్తంగా ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచి గ్రామ ప్రజల హృదయాలను ఆనందంతో నింపింది.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికతో అపూర్వ స్పందన

**- తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికకు అనూహ్యస్పందన లభిస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ వార్డు మెంబర్ నుండి మంత్రి వరకు అందరి భాగస్వామ్యంతో, ఈ కార్యక్రమం అప్రతిహతంగా కొనసాగుతుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యకరణకు విశేష స్పందన లభిస్తుందని, 20 రోజుల్లోనే అనగా మార్చి 6 తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని విభాగాలలో కలిపి 1,06,598 ఫైళ్ళ క్లియరెన్స్ జరగడం ఒక రికార్డు అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెండింగ్ లోఉన్న అన్ని పనులను పూర్తిచేసే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని, 99 రోజులు పాటు నిర్వహించనున్న శానిటేషన్ డ్రైవ్ కువిశేష స్పందన వస్తుందని, వార్డు మెంబర్లు, మంత్రులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి చేరిన లెక్కల ప్రకారం మొత్తం 455.44 టన్నుల ఘనవ్యర్థాలను తొలగించినట్లు, మార్చి 19 నుండి 22 వరకు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 70 లక్షల మంది రైతులకు ఎకరానికి 6000 చొప్పున 3500 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తుందని అన్నారు. ఆధునిక సాగు విధానాలు వ్యవసాయ యంత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు మూడు రోజులపాటు రైతు మేళాలు నిర్వహించి విజయవంతంగా ముగించినట్లు, అదేవిధంగా సిద్దిపేట ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి ప్రారంభించారని అలాగే పలు నీటి సరఫరా భూగర్భ డ్రైనేజీ ప్రాజెక్టులు, 50 పడకల సమీకృత ఆయుష్ ఆసుపత్రులు, యూపీహెచ్ఎస్సి భవన నిర్మాణం, 200 కోట్లతో గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాకలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపనకు నోచుకున్నాయని, ఇక వ్యాధుల వ్యాప్తి నియంత్రణ పశు జనన నియంత్రణ ఈ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి ఫ్రైడే డ్రై డే అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అలాగే పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు హ్యాపీ సండే కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తూ వస్తున్నామని అన్నారు. ఇది ఇలా ఉండగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల నాటికి అన్ని జిల్లాలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల కోసం శంకు స్థాపనలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఇందుకు సంబంధించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని 99 రోజుల కార్యకరణ పర్యవేక్షణకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ప్రత్యేక డ్యాష్ బోర్డు రూపొందించారని మంత్రులందరూ తమ జిల్లాలలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని నూతి శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

# తెలంగాణలో సమృద్ధిగా పెట్రో నిల్వలు

- **గణాంకాలు విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,మార్చి 27 వెలుతురు :**
తెలంగాణ రాష్ట్రంలో ఇంధన సరఫరాకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ప్రభుత్వం తాజా నివేదికను విడుదల చేసింది. మార్చి 27నాటి అధికారిక గణాంకాల ప్రకారం, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు డిమాండ్ కంటే అత్యధికంగా అందుబాటులో ఉన్నాయని స్పష్టమైంది. సాధారణంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజూ అవసరమయ్యే ఇంధన పరిమాణం కంటే మార్చి 26వ తేదీన జరిగిన సరఫరా దాదాపు రెండింతలు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇది రవాణా రంగం, సామాన్య వినియోగదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. పెట్రోల్ వినియోగాన్ని పరిశీలిస్తే, రాష్ట్రంలో రోజువారీ సగటు సరఫరా 5,883 కిలో లీటర్లుగా ఉంటుంది. అయితే, మార్చి 26 నాటికి ఏకంగా 16,609 కిలో లీటర్ల పెట్రోల్‌ను సరఫరా చేశారు. అంటే సాధారణ డిమాండ్ కంటే 182 శాతం అధికంగా పెట్రోల్ అందుబాటులో ఉంది. అదేవిధంగా, రవాణా , వ్యవసాయ రంగాలకు అత్యంత కీలకమైన డీజిల్ (ఊ÷ూఅ) సరఫరా కూడా ఆశాజనకంగా ఉంది. రోజువారీ సగటు అవసరం 7,348 కిలో లీటర్లు కాగా, ప్రభుత్వం ఏకంగా 19,580 కిలో లీటర్లను సరఫరా చేసింది. ఇది సాధారణ డిమాండ్ కంటే 167 శాతం ఎక్కువ. మొత్తంగా చూస్తే, రాష్ట్రవ్యాప్తంగా ఇంధన అవసరాలు తీర్చడానికి అవసరమైన సగటు 13,231 కిలో లీటర్లు అయితే, ప్రస్తుతం సరఫరా అవుతున్న పరిమాణం 36,189 కిలో లీటర్లుగా నమోదైంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, సరఫరా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉందని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని, ఇంధనం కోసం కంగారుపడి బంకుల వద్ద క్యూ కట్టాల్సిన అవసరం లేదని ఈ నివేదిక ద్వారా స్పష్టమవుతోంది. 'తెలంగాణ రైజింగ్' లక్ష్యంగా ఇంధన సరఫరాలో ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది.

# నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు

- **సిఎం రేవంత్ సహా పలువురు స్టార్ క్యాంపెయినర్లు**



**న్యూఢిల్లీ,మార్చి 27 వెలుతురు:**
నాలుగు రాష్ట్రల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది. మూడు రాష్ట్రాలకు సంబంధించి స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారు. ఒక్కో రాష్ట్రానికి 40 మంది చొప్పున నియమించారు. కేరళ, అస్సాం, పుదుచ్చేరితో పాటు గోవాలోని పోండా ఉప ఎన్నికల స్టార్ క్యాంపెయినర్‌గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరించనున్నారు. మరోవైపు పుదుచ్చేరి స్టార్ క్యాంపెయినర్లుగా తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నియమితులయ్యారు.

# నటుడు రాహుల్ రామకృష్ణ కుటుంబంలో విషాదం

**- గడ్డి మందు ప్రభావంతో సోదరుడు మృతి**


**- పారాక్వాట్‌ను నిషేధించాలని రామకృష్ణ బహిరంగ వినతి**



**హైదరాబాద్,మార్చి 27 వెలుతురు:**
ప్రముఖ నటుడు, సినీ రచయిత రాహుల్ రామకృష్ణ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన సోదరుడు పారాక్వాట్ అనే అత్యంత ప్రమాదకరమైన గడ్డి నివారణ మందు కారణంగా మరణించారు. ఈ విషాద వార్తను పంచుకుంటూ రాహుల్ రామకృష్ణ సోషల్ మీడియా వేదికగా చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, పారాక్వాట్ వంటి ప్రాణాంతక రసాయనాలు మార్కెట్‌లో ఎంత సులభంగా అందుబాటులో ఉన్నాయో వివరించాడు. ఈ విషప్రయోగం వల్ల సంభవించే మరణాల సంఖ్యను చూసి వైద్యులు కూడా దిగ్భ్రాంతికి గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రాహుల్ రామకృష్ణ ప్రధానమంత్రి కార్యాలయంతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయానికి బహిరంగ విన్నపం చేశారు. పారాక్వాట్ అనేది చాలా శక్తివంతమైన రసాయనమని, దీనికి ఎటువంటి విరుగుడు లేకపోవడం వల్ల ఇది శరీరంలోకి వెళ్ళిన వెంటనే ఊపిరితిత్తులు, కిడ్నీలు మరియు కాలేయాన్ని పూర్తిగా దెబ్బతీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం వ్యవసాయ అవసరాల పేరుతో ఈ విషం మార్కెట్లలోనే కాకుండా ఈ-కామర్స్ సైట్లలో కూడా విచ్చలవిడిగా దొరుకుతోందని, దీనిని ఆత్మహత్యలకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారని ఆయన వివరించారు. ఇలాంటి ప్రాణాంతక మందును తక్షణమే నిషేధించి మరిన్ని ప్రాణాలు పోకుండా కాపాడాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఇప్పటికే పలు దేశాల్లో నిషేధానికి గురైన ఈ రసాయనంపై భారత్‌లో కూడా ఆంక్షలు విధించాలనే డిమాండ్‌కు నెటిజన్ల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

# పారాక్వాట్ గడ్డి మందును నిషేధించండి

- **దీంతో ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి**
- **పొలాలు, నీరు కలుషితం అవుతున్నాయి**
- **లోక్‌సభలో వరంగల్ ఎంపి కడియం కావ్య డిమాండ్**



**న్యూఢిల్లీ,మార్చి 27 వెలుతురు:**
పారాక్వాట్ డైక్లోరైడ్ (గడ్డి మందు)పై పూర్తి నిషేధం విధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో డిమాండ్ చేశారు. శుక్రవారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆమె ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ రసాయనం వల్ల పర్యావరణం , మానవ ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించారు. పారాక్వాట్ డైక్లోరైడ్ కేవలం కలుపు మొక్కలను నివారించే రసాయనం మాత్రమే కాదని, ఇది నేల, నీరు, గాలిని తీవ్రంగా కలుషితం చేస్తోందని ఎంపీ స్పష్టం చేశారు. వ్యవసాయ క్షేత్రాల్లో దీని మితిమీరిన వాడకం వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా.. భూగర్భ జలాలు కూడా విషతుల్యం అవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరోక్షంగా ఆహారపు గొలుసులోకి చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోందని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ గడ్డి మందు ఆత్మహత్యలకు ప్రధాన సాధనంగా మారడం అత్యంత కీలకమైన అంశం అని అన్నారు. చిన్నపాటి మనస్పర్థలు లేదా క్షణికావేశంలో ఈ రసాయనాన్ని సేవించిన వారు ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె పేర్కొన్నారు. పారాక్వాట్ సేవించిన సందర్భాల్లో మరణాల రేటు దాదాపు 100 శాతం ఉండటం అత్యంత భయానకమైన విషయం. దీనికి ఇప్పటివరకు ఎటువంటి విరుగుడు అందుబాటులో లేకపోవడం వల్ల ఆసుపత్రికి చేరినా ప్రాణాలు కాపాడటం అసాధ్యంగా మారుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ సహా తెలంగాణలోని అనేక జిల్లాల్లో పారాక్వాట్ వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని ఎంపీ వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పలువురు వైద్య నిపుణులు కూడా ఈ రసాయనం వల్ల కలిగే ముప్పును గుర్తించి, దీనిపై నిషేధం విధించాలని ఇప్పటికే గళమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే వేరే ఏదీ ముఖ్యం కాదని, అందుకే కేంద్ర ప్రభుత్వం తక్షణమే దీని తయారీ, అమ్మకాలు , వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన ఇటువంటి రసాయనాలకు బదులుగా పర్యావరణహితమైన, సురక్షితమైన ప్రత్యామ్నాయాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని.. ఈ దిశగా ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు.

# మూడ్రోజుల్లో ఈదురుగాలుల వర్షం

- **తెలుగు రాష్ట్రాలకు వాతావరణశాఖ హెచ్చరిక**



**హైదరాబాద్,మార్చి 27 వెలుతురు:**
వేసవి భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ కాస్త ఉపశమనం కలిగించే వార్తను అందించింది. గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో రానున్న మూడు రోజుల పాటు వాతావరణం చల్లబడనుందని అంచనా వేసింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణపై ప్రస్తుతం ఉన్న వాతావరణ ద్రోణి ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరఠ్వాడా నుంచి కర్ణాటక తీరం వరకు సముద్ర మట్టానికి సుమారు 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిన ఈ ద్రోణి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. దీని ఫలితంగా శుక్ర, శని, ఆదివారాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా వర్షం కురిసే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని, ఉరుములు మెరుపులతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే.. ఈ ఉపశమనం తాత్కాలికమేనని, వచ్చే వారం నుంచి ఎండల తీవ్రత మళ్లీ పెరిగే అవకాశం ఉందని, సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు అధికం కావచ్చని అధికారులు వెల్లడించారు.

# ఎల్‌బి స్టేడియంలో శాసనసభ్యుల క్రీడోత్సవాలు

## ఏర్పాట్లను పరిశీలించిన స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి

**హైదరాబాద్,మార్చి 27( వెలుతురు):**
ఎల్బీ స్టేడియంలో ప్రారంభం కాబోతున్న శాసనసభ్యుల క్రీడోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. 28 నుంచి ఎల్ బి స్టేడియంలో ప్రారంభం కానున్న ఫస్ట్ ఎడిషన్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026 ఏర్పాట్లను ఆయన స్పోర్ట్స్ అథారిటీ ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని వర్గాల్లో క్రీడల పట్ల అవగాహన తీసుకురావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న శాసనసభ్యుల క్రీడోత్సవ పోటీలను ఘనంగా నిర్వహించబోతున్నామని, తద్వారా రాష్ట్రంలో క్రీడల పట్ల అవగాహన ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించ బోతున్నామని తెలిపారు. దాదాపు 14 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహించబోతున్న ఈ క్రీడా పోటీలలో పార్టీల భేద భావాలు లేకుండా, అన్ని పక్షాల శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు భాగస్వామ్యం కావడం సంతోషకరమని అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో టగ్ ఆఫ్ వార్, ఫుట్బాల్, క్రికెట్ , అ÷-లథెటిక్స్, కబడ్డీ,వాలీబాల్ బాడ్మింటన్,టేబుల్ టెన్నిస్, తోపాటు కొన్ని రిక్రియేషనల్



క్రీడా పోటీలు నిర్వహించబోతున్నయని తెలిపారు. ఈ పోటీలు వీక్షించడానికి అందరికీ ఉచిత ప్రవేశం కల్పించబోతున్నామని, అందరికీ అవసరమైన సౌకర్యాలను సమకూర్చామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సుంకం తగ్గించడం శుభవార్త

**- మోడీకి కృతజ్ఞతలు తెలిపిని రామచంద్రరావు**



**హైదరాబాద్,మార్చి 27( వెలుతురు):**
ప్రధాని నరేంద్ర మోడీ శ్రీ రామ నవమి పర్వదినం సందర్భంగా ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించడం ఒక సాహసోపేతమైన నిర్ణయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అభివర్ణించారు. దేశ ప్రజలకు తీపి కబురు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగు తున్నప్పటికీ, సామాన్య, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, జనరంజకమైన నిర్ణయంగా ఆయన అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని ఏకంగా 'సున్నా' స్థాయికి తగ్గించడం పెట్రోల్‌పై కూడా రూ. 10 భారాన్ని తగ్గించి కేంద్రం తన బాధ్యతను చాటుకుందని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతను ఎప్పుడు నెరవేరుస్తుందని రాంచందర్ రావు ప్రశ్నించారు.

# గొల్లపల్లి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,మార్చి 27 వెలుతురు:**
శ్రీరామనవమి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. సంప్రయాదబద్ధంగా పండితులు కళ్యాణతో÷-వసం నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాములోరి కల్యాణోత్సవాలకు హాజరైన సందర్భంగా కేటీఆర్‌కు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు

# సంపాదకీయం..

# ఆందోళనకరంగా ద్రవ్యోల్బణం

పశ్చిమాసియా సంక్షోభం, ముడి చమురు ధరలు, ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు.. ఇలా అనేక అంశాలు దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబంధకాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా ధరల పెరుగుదల, చమురు అలభ్యత, రూపాయి మారకం విలువ పెరగడం వెరసి భారత జిడిపిపై తీవ్ర ప్రభావం చూపుతోంద. ద్రవ్యోల్బణానికి కూడా కారణమవుతోంది. పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులు ఇప్పట్లో సద్దుమణిగేలా లేవు. దీంతో ఇధంన లభ్యత ఎలా ఉంటుందో తెలియదు. ధరలు పెరగడం మాట ఎలా ఉన్నా అభ్యత అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ట్రంప్, ఇరా÷– పట్టుదలతో ఈ సంక్షోభం ఇప్పట్లో చల్లారేలా లేదు. ఈ ఏడాదికిగాను దేశ జీడీపీ వృద్ధి అంచనాలను అమెరికా బహుళజాతి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్, అంతర్జాతీయ ఆర్థిక సేవల దిగ్గజం గోల్డ్‌మన్ సాచ్స్ మరోసారి తగ్గించింది. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియా భగ్గుమంటున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ ఉత్పత్తికి బ్రేకులుపడ్డాయి. భారత ఇంధన అవసరాల్లో దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండగా.. మిడిల్ ఈస్ట్ నుంచి పెద్ద ఎత్తునే వస్తున్నది. గత నెల 28 నుంచి ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడులను ప్రారంభించాయి. అప్పట్నుంచి గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. అమెరికాకు మద్దతిస్తున్నారని పొరుగు దేశాలైన కువైట్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఇరాక్‌లపై ఇరాన్ దాడులు చేస్తున్నది. ఆయా దేశాల్లోని చమురు, గ్యాస్ క్షేత్రాలనే లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్లను ప్రయోగిస్తున్నది. దీంతో క్రూడాయిల్, సహజ వాయువు ఉత్పత్తి నిలిచిపోయింది. పైగా మిడిల్ ఈస్ట్ నుంచి భారత్, చైనా సహా ఇతర దేశాలకు జరిగే రవాణాలో కీలకమైన హొర్ముజ్ జలసంధిని కూడా ఇరాన్ మూసేసింది. ఈ




పరిణామం ఒక్కసారిగా గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దారితీసింది. ఈ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో ఆయా పెట్రో ఉత్పత్తుల ధరలూ పెరిగాయి. గ్యాస్ కొరత కూడా కనిపిస్తుండగా, దేశవ్యాప్తంగా చాలా హోటళ్లు, ఇతర గ్యాస్ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నదీ చూస్తూనే ఉన్నాం. ఎరువుల తయారీ కుంటుబడి వ్యవసాయ రంగం సైతం ప్రభావితం అవుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి దేశ ఆర్థిక వృద్ధిరేటు 5.9 శాతాన్ని మించి ఉండబోదని గోల్డ్‌మన్ సాచ్స్ తాజాగా అభిప్రాయపడింది. 2026లో దేశ జీడీపీ వృద్ధి 7 శాతంగా ఉండొచ్చని గతంలో గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేసింది. అయితే ఈ నెల 13న దీన్ని 6.5 శాతానికి తగ్గించింది. ఇప్పుడు 5.9 శాతానికి కుదించింది. కేవలం 11 రోజుల్లోనే అర శాతానికి పైగా కోత పెట్టడం గమనార్హం. దీని వెనుక మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలే కారణంగా ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఇక రవాణా రంగంపైనా భారం పడుతుండగా.. పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లతో ఆయా వస్తూత్పత్తులన్నింటి ధరలూ ఎగబాకి ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ఇది మరింత ముదిరితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాబోయే ద్రవ్య సమీక్షల్లో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించే అవకాశాలు లేకపోలేదు. దీంతో వడ్డీరేట్లు పెరుగడం ఖాయమనే మెజారిటీ విశ్లేషకులు అంటున్నారు. అదే జరిగితే రుణ లభ్యత క్షీణించి అన్ని రంగాల్లో కార్యకలాపాలు మందగిస్తాయి. మొత్తంగా దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితమవుతుందని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ముడి చమురు దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయం.. దేశంలో అన్నింటి ధరల్ని ఎగదోయ గలదని గోల్డ్‌మన్ సాచ్స్ హెచ్చరిస్తున్నది. ఈ క్రమంలోనే ఈ ఏడాది ద్రవ్యోల్బణం 4.6 శాతానికి పెరుగవచ్చని అంచనా వేస్తున్నది. గతంలో ఇది 3.9 శాతంగానే ఉండటం గమనార్హం. కాగా, హర్ముజ్ జలసంధిలో వచ్చే నెల ప్రథమార్థం వరకు పరిస్థితులు ఇలాగే ఉంటాయన్న అభిప్రాయాన్ని గోల్డ్‌మన్ సాచ్స్ వెలిబుచ్చుతున్నది. దీంతో భారత్ జీడీపీ అంచనాలు ఇంకా తగ్గిపోయినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు వస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయిలో కదలాడుతున్నది. దీంతో ఈ ఒత్తిడి ఆర్బీఐపై తప్పక ఉంటుందని, అందుకే రెపోరేటు 50 బేసిస్ పాయింట్లు పెరిగే వీలున్నదని గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా వేస్తున్నది. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రూపీ వాల్యూ దాదాపు 4 శాతం పతనమైంది. సోమవారం తొలిసారి 94 మార్కునూ దాటేసింది. నిజానికి గత ఏడాది మొత్తంగా 4.7 శాతం పతనం నమోదైంది. కానీ ఈ 3 నెలల్లోనే ఇంచుమించుగా అంతటి నష్టాలు వాటిల్లాయి. రూపాయి విలువ పడిపోయినకొద్దీ దేశంలోకి వచ్చే దిగుమతులు ఖరీదవుతాయి. చివరకు ఈ భారం వినియోగ దారులపైనే పడుతుంది. ఇక దేశీయ కరెంట్ ఖాతా లోటు జీడీపీలో ఈ సంవత్సరం 2 శాతానికి పెరుగవచ్చని గోల్డ్‌మన్ సాచ్స్ చెప్తున్నది. ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థపై విదేశీ రుణ భారం పెరుగు తుందని, డాలర్ నిల్వలు పడిపోయే వీలుందని అంటున్నది. దీనికితోడు రూపాయి కనిష్ట స్థాయికి పడిపోతోంది. మారకం విలువ పడిపోవడం వివిధ రంగాలపై ప్రభావం చూపుతోంది. దీంతో రానున్న రోజుల్లో ద్రవ్యోల్బణం మరింత ఆందోళనకరంగా ఉండనుంది.

## గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో భారీ స్థాయిలో చమురు తెట్టు

**- సముద్ర జీవులపై తీవ్ర ప్రభావం**



**మెక్సికో,మార్చి27( వెలుతురు):**

గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో 600 కి.మీ మేర భారీ స్థాయిలో చమురు తెట్టు ఏర్పడటం ఆందోళన కలిగిస్తోంది. చమురు తెట్టు విస్తరించి సముద్ర జీవ వైవిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్లు మెక్సికో అధికారులు వెల్లడించారు. దీనివల్ల ఏడు ప్రకృతి సంరక్షణ ప్రాంతాలతో సహా సముద్రంలోని జీవరాశులపై పెను ప్రభావం పడిందన్నారు. రెండు సహజ చమురు ఊటలు, ఓ చమురు నౌక సముద్రంలో బోల్తాపడడం వల్ల ఈ ముప్పు సంభవించిందన్నారు. కొన్ని నెలల క్రితం భారీ వర్షాలు, వరదల కారణంగా మెక్సికోలోని వెరాక్రూజ్ ప్రాంతంలో సహజంగా చమురు బయటకు వచ్చే పైప్‌లైన్ దెబ్బతింది. దీంతో లీకైన చమురు నదుల ద్వారా సముద్రంలోకి చేరి, సుమారు 200 కిలోమీటర్ల తీరప్రాంతాన్ని దాటి మొత్తం 600 కిలోమీటర్ల వరకు వ్యాపించింది. అదనంగా, కాంపెచే బేలోని మరో సహజ చమురు ఊట కూడా నిరంతరం లీక్ అవుతూ కాలుష్యాన్ని మరింత పెంచుతోంది. ఇంకా ?. మూడు నెలల క్రితం సముద్రంలో ఒక చమురు నౌక మునిగిపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. ఈ ఘటనల వల్ల సముద్రంలోని వందలాది చేపలు, సముద్ర తాబేళ్లు వంటి జలచరాలు ప్రాణాలు కోల్పోతున్నాయి. అలాగే, ప్రకృతి సంరక్షణ ప్రాంతాలు, బయోస్పియర్ రిజర్వులు, జాతీయ పార్కులు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ప్రస్తుతం కాలుష్యాన్ని నియంత్రించేందుకు అధికార సిబ్బంది శుభ్రపరిచే చర్యలు చేపడుతున్నారు.

## 30న బీహార్ సిఎంగా నితీశ్ రాజీనామా



**పాట్నా,మార్చి27( వెలుతురు):**

బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మార్చి 30న సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. అలాగే ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉంది. ఈనెల 16న రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. రాజ్యాంగ ప్రకారం ఒక వ్యక్తి ఒకేసారి రెండు సభల్లో పదవులు నిర్వహించరాదు. ఒక పదవిని 14 రోజుల్లోపు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బిహార్ శాసనసభ, శాసన మండలికి మార్చి 29 వరకూ విరామం ఇచ్చారు. తిరిగి ఉభయసభలు ఈనెల 30న సమావేశమవుతాయి. అదే రోజు నితీశ్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయనుండటం దాదాపు ఖారారైందని చెబుతున్నారు. మార్చి 16న బిహార్ నుంచి రాజ్యసభకు నితీశ్ ఎన్నికయ్యారు. మొత్తం 37 రాజ్యసభ స్థానాలకు ఖాళీ ఏర్పడగా, బిహార్, ఒడిశా, హర్యానాలోని 11 సీట్లకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తక్కిన స్థానాలకు ఎన్నికలకు ముందే పోటీలేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా, జేడీయూ అధ్యక్ష పదవికి నితీశ్ కుమార్ ఈనెల 24న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నితీశ్ మినహా ఎవరూ ఈ పదవికి నామినేషన్ వేయలేదు. లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023 డిసెంబర్‌లో జేడీయూ అధ్యక్ష పదవికి లలన్ సింగ్ రాజీనామా చేయడంతో అప్పటి నుంచి ఆ పదవిని నితీశ్ నిర్వహిస్తున్నారు. అయితే కేం÷–దరంలో ఆయనకు కీలక మంత్రి పదవి కట్టబెట్టే అవకాశం ఉంది. ఈ కారణంగానే అతను రాజీనామా చేశారని అంటున్నారు.

## చికెన్ ప్రియులకు షికింగ్ న్యూ

**- భారీగా కుళ్లిన చికెన్ పట్టివేత**

**హైదరాబాద్,మార్చి 27( వెలుతురు):**

సిటీలో చికెన్ తినే వారికి షికింగ్ న్యూస్. కోల్డ్ స్టోరేజ్ లో గట్టిగా గడ్డ కట్టి.. బూజు పట్టి.. కుళ్లిపోయిన పరిస్థితిలో షాపులకు చేరుతోంది.శుక్రవారం ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో దొరికిన చికెన్ చూస్తే షాకవ్వాల్సిందే. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా నిల్వ ఉంచిన కుళ్ళిన చికెన్‌ను స్థానిక విక్రేతలకు సరఫరా చేస్తున్న ఒక వ్యక్తిని హైదరాబాద్ కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందం అరెస్ట్ చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు, హెచ్–ఫాస్ట్ బృందం వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ కె. నాగార్జునతో కలిసి మూసాపేట సమీపంలోని భరత్ నగర్, జింకలవాడ వద్ద ఉన్న 'మెసర్స్ ఎస్.పి.ఆర్ చికెన్' ప్రాంగణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో అత్యంత అపరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ ఉంచిన కుళ్ళిన చికెన్‌ను గుర్తించారు. దీనిని స్థానిక హోటళు ,, చికెన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనకు సంబంధించి సూరజ్ పాల్ (66), అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కూకట్‌పల్లి రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉండే పాల్ చికెన్ హోల్ సేల్



వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కోల్డ్ స్టోరేజ్ సెంటర్ నుంచి సుమారు 352 కిలోల గడ్డకట్టిన కుళ్ళిన చికెన్ స్వాధీనం చేసుకున్నారు. అందులో రెక్కలు, చెస్ట్, లివర్, గిజార్డ్ వంటి భాగాలు స్వాధీనం చేసుకున్నారు. చికెన్ నిల్వ ఉంచిన ప్రాంగణం అత్యంత అపరిశుభ్రంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ÷ూంఎ లైసెన్స్ గడువు ముగిసినప్పటికీ నిబంధనలు ఉల్లంఘించి నిర్వహిస్తున్నారు. నిల్వ చేసిన మాంసం తినడానికి యోగ్యమైనది కాదని తెలిపారు. హెచ్–ఫాస్ట్ బృందం స్వాధీనం చేసుకున్న మాంసాన్ని, నిందితుడిని సనత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు అప్పగించారు. ఈ ఆపరేషన్‌లో హెచ్–ఫాస్ట్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది, సనత్ నగర్ పోలీసులు పాల్గొన్నారు.

## దేశంలో ఎరువుల కొరత లేదు

**- తగినన్ని నిల్వలు ఉన్నాయి**

**- లోక్‌సభలో జెపి నడ్డా వెల్లడి**

**న్యూఢిల్లీ,మార్చి 27( వెలుతురు):**



దేశంలో ఎరువుల కొరత లేదని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సబకు తెలిపారు. దేశంలో అవసరమైన నిల్వలు ఉన్నాయని అన్నారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది. దీనిపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా లోక్‌సభలో స్పందించారు. ఎరువులపై యుద్ధ ప్రభావం పడకుండా రైతుల అవసరాలకు తగ్గట్టు సరఫరా చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. ముడిసరకుల దిగుమతి విషయంలో ఒక్క దేశం పైనే ఆధారపడకుండా పలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నాం. ఈ విషయంలో ఇప్పటికే అనేక దేశాలతో భారత్ సుదీర్ఘకాలానికి ఒప్పందాలు చేసుకుంది. ఔషధాల తయారీ కోసం ఇతర దేశాల నుంచి ముడిసరకు దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని జేపీ నడ్డా లోక్‌సభలో వివరించారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో నిత్యావసరాలు, ఎరువుల సరఫరా గురించి చర్చించినట్లు సమాచారం. ప్రస్తుతానికి ఖరీఫ్ సీజన్ వరకూ ఎరువులకు కొరత ఉండదు. కానీ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే.. ఎరువుల ఉత్పత్తి 0.6 నుంచి 0.9 మిలియన్ టన్నుల మేరకు తగ్గే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల వాడకంలో భారత్ రెండో అతిపెద్ద దేశం. ఫెర్టిలైజర్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో ఉంది. ఎల్ఎన్‌జీ ధరల పెరుగదల కారణంగా యూరియా ఉత్పత్తి వ్యయాలపై ప్రత్యక్ష ప్రభావం పడుతోంది. అదే సమయంలో, ఎరువులు, ముడి పదార్థాల రవాణా ఆలస్యం అవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## దేశీయ విమానయానరంగం భద్రత

**- పార్లమెంటరీ ప్యానల్ తీవ్ర ఆందోళన**

**న్యూఢిల్లీ,మార్చి 27( వెలుతురు):**

దేశంలోని పౌర విమానయాన రంగంలో భద్రతపై పార్లమెంటరీ ప్యానెల్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. 50 శాతం వాణిజ్య విమానాల్లో సాంకేతిక లోపాలు ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ తాజాగా వెల్లడించింది. ఏడాదికాలంగా చేపట్టిన తనిఖీల్లో వాటిని గుర్తించామని, తరచూ అవే సాంకేతిక సమస్యలు వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నది. జనవరి 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు 754 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 377 విమానాల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఆడిట్ చేసిన వాటిలో ఇండిగో విమానాల సంఖ్యే ఎక్కువని.. లోపాలు కూడా వాటిలోనే అధికంగా ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ వెల్లడించింది. ఫిబ్రవరి మూడు వరకు 405 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 148 ఫ్లైట్లలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నది. కొన్ని లోపాలు రిపీట్ అయ్యాయని తెలిపింది. 166 ఎయిరిండియా, 101 ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో తనిఖీలు చేపట్టారు. వాటిల్లోనూ లోపాలు వెలుగు చూశాయి. దాదాపు సగం ఈ రెండు విమానయాన సంస్థలకు చెందిన వాటిల్లోనే ఉన్నాయి. ఈ స్థాయిలో లోపాలు వెలుగు చూడటంపై కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. ఇవి ప్రయాణికుల భద్రత, సంస్థల విశ్వసనీయతపై ప్రభావం చూపిస్తాయని హెచ్చరించింది. గత ఏడాది అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ఎయిరిండియాపై డీజీసీఏ నిర్వహించిన ఆడిట్‌ను కూడా నివేదిక ప్రస్తావించింది. ఆ ఆడిట్‌లో దాదాపు 100 భద్రతాలోపాలను గుర్తించారు. అందులో 7 ఉల్లంఘనలు లెవెల్–1కి సంబంధించినవని, వాటివల్ల తీవ్ర ముప్పు పొంచి ఉండటంతో వెంటనే వాటిని సరిచూసుకోవాలని ఎయిరిండియాకు డీజీసీఏ సూచించింది. విమానాల మోడళ్లను బట్టి శిక్షణ విషయంలో వ్యత్యాసాలు ఉండటాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ప్రస్తావించింది. 2025 చివరి నాటికి భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి 19 నోటీసులను విమానయాన సంస్థలకు డీజీసీఏ జారీ చేసింది. వాటిలో 9 నోటీసులు ఎయిరిండియాకే వెళ్లాయని వెల్లడించింది.

## వరంగల్ రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**వరంగల్,మార్చి 27( వెలుతురు):**

కాజీపేట–వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35–40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి ఏపీ ఎక్స్‌ప్రెస్ కిందపడి మృతి చెందాడు. రైలు కింద పడటంతో తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు క్రీమ్ కలర్ ఫార్మల్ ప్యాంట్, యాష్ / బ్లూ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. సుమారు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు, ఎరుపు వర్ణం, నల్లని తల వెంట్రుకలు, గడ్డం, మీసాలు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కుడి చేతి పైన ఇంగ్లీష్ పచ్చుబొట్టు తప్ప మరే ఇతర ఆధారాలు లభించలేదు. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచి, దర్యాప్తు చేపట్టారు. మృతుడి ఆచూకి తెలిసిన వారు. 9701747014, 8712658627 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.

## రాయవరం ప్రమాదంలో బస్సు యజమాని అరెస్ట్

**మార్కాపురం,మార్చి 27( వెలుతురు):**

మార్కాపురం బస్సు ప్రమాద ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బస్సు యజమాని, డ్రైవర్ పి.హరికృష్ణారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. రాయవరం వద్ద గురువారం ప్రైవేటు ట్రావెల్స్ బస్సు–కంకర టిప్పర్ లారీ ఢీకొన్న ఘటనలో 14 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. బస్సు ప్రమాద సమయంలో హరికృష్ణారెడ్డి డ్రైవింగ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రమాదం తర్వాత ప్రయాణికులను వదిలేసి అతడు పరారయ్యాడు. నెల్లూరుకు పారిపోతుండగా గురువారం సాయంత్రమే పామూరు శివారులో పోలీసులు అతడిని పట్టుకున్నారు. ఇవాళ సాయంత్రం మార్కాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

## ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

**- కుప్పంలో పలువురికి కుట్టుమిషన్లు పంపిణీ**

**చిత్తూరు,మార్చి 27( వెలుతురు):**

కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు. ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే విజయవాడ, అనంతపురంలో కూడా తలసేమియా సెంటర్లు ప్రారంభిస్తామని నారా భువనేశ్వరి ప్రకటించారు.





శ్రీరామ్ నవమి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు డివిజన్లోని పలుచోట్ల శ్రీరాముని కళ్యాణాన్ని విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హైదరాబాద్ వెలుతురు మార్చి 27:

## మదర్ తెరాసా సేవారత్న అవార్డు అందుకున్న అశ్వాల బాల్ రాజు



**మంచాల వెలుతురు మార్చి 27:**
మంచాల మండల పరిధిలో కులమత వర్గ పార్టీ వివక్ష లేకుండా విద్యార్థులకు వికలాంగులకు, వయోజన పేద కుటుంబాలకు తన వంతు సేవా కార్యక్రమాలు అందిస్తున్న మంచాల గ్రామానికి చెందిన అశ్వాల బాలరాజు మదర్ తెరాసా సేవారత్న అవార్డు అందుకున్నాడువసుందర విజ్ఞాన వికాస మండలి అనే స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరిగిన ఈపురస్కారాసను తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ కమీషనర్ శ్రీ ఏనుగు నర్సింహారెడ్డి చేతుల మీదుగా రవీం ద్రభారతిలో ఈ అవార్డులను ప్రధానంచేశారు ఈసందర్భంగా అశ్వలబాలరాజు మాట్లాడుతూ. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన ప్రజల సమస్యల పరిష్కారం కోసంఎల్లప్పుడుపనిచేస్తా ను సేవ చేస్తాను అని అన్నారు నాసేవలను గుర్తించి అవార్డు చేసిన సంస్థకు ప్రత్యేక ధన్యవా దాలుతెలిపారు

## శ్రీ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దంపతులు

- సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షణ మన అందరి బాధ్యత ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 27:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్వగ్రామంతొర్రూరుమరియు గండిచెరువు గ్రామాల్లో కుటుంభసమే తంగా శ్రీ రాములవారికి ప్రభుత్వంతరఫున పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగా రెడ్డి గారుభక్తి భవ్యత కలిసిన పవిత్ర వాతావరణంలోతొర్రూర్ గండిచెరువు గ్రామాలు ఆధ్యాత్మి కంగా కళకళలాడాయి శ్రీరాములవారి సేవలో భాగంగా ప్రభుత్వం తరఫున అందజేయబడిన ప ట్టువస్త్రాలను ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి గారు కుటుంబ సమేతంగా సమర్పించారు ఈ కార్యక్ర మంగ్రామ ప్రజలమధ్య విశేష ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది పారంపర్య సంప్రదాయాలకు అ ద్దం పట్టేలా నిర్వహించిన ఈవేడుకలో వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీరాములవారికి పట్టువస్త్రా లు సమర్పించి శ్రీసీతారాముల కల్యాణమహోత్సవంలో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు ఎమ్మె ల్యే గారు కుటుంబంతో కలిసి స్వయంగా కల్యాణమహోత్సవంలో ప్రభుత్వం తరుపున పట్టువ స్త్రాలతో పాల్గొని దేవునికి సేవచేయడం ప్రజల హృదయాలను హత్తుకుందిఈసందర్భంగాఎమ్మె ల్యేమల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ అడగగానే ఇబ్రహీంపట్నంనియోజకవర్గంలోని మూడు గ్రా మాలకు ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు అందించిన రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవం త్ రెడ్డి గారికి. దేవాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండాసురే ఖగారికి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజానికి శాంతి సౌభ్రాతృత్వాన్ని తీసుకు వస్తాయని తెలిపారునియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర ఆర్&బి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి రెడ్డి నియోజకవర్గ నాయకులు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు తొర్రూర్ గండిచెరువు గ్రామాల్లో ఈవేడుక భక్తి పరవశాన్ని మరింత పెంచింది

# ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది

**శ్రీ సీతారాములకు ప్రత్యేక పూజలు చేసిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ పోచమ్మ దేవాలయం నిర్మాణ దాత వెదిరె పాండురంగారెడ్డి**



ఆరుట్ల సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ రావుల భాష పంబాల బుగ్గరాజు




సీతారాముల కళ్యాణమత్వంలో పాల్గొన్న సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాజీసర్పంచ్ సుంకరి పాండరీనాథ్ గౌడ్



**మంచాల వెలుతురు మార్చి 27:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శివాలయం ప్రాంగణంలో శ్రీశ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలోముఖ్యఅతిథులుగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకు మార్ ఉపసర్పంచ్ నూకంరాజుముదిరాజ్ పోచమ్మదేవాలయం నిర్మాణదాత వెదిరె పాండు రం గారెడ్డి కళ్యాణమహోత్సవంలో కూర్చొని సీతారాములకు ప్రత్యేకపూజలు చేశారు సీతారాముల కళ్యాణంమహోత్సవం తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు కళ్యాణం అనం తరం అన్నదాన ప్రభువు నూకంబాలరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో మంచాల సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ లు వెదిరె హన్మం త్ రెడ్డి మొద్దుసికిందర్ రెడ్డి మాజీసర్పంచ్ లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి సుంకరి పాండరినాథ్ గౌడ్ ఆనంగల్ల యాదయ్య ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ ఆనంగల్ల జగన్నాథం మంకుమమత వినోద్ మంద మాధవి మో హన్ రెడ్డి పున్నం రాము రావులజంగయ్య మానిపాటి భానుప్రసాద్ మాడుగుల బాలమణి కృష్ణ గౌడ్ మొగ్రిపద్మ ఐలయ్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారి మణెమ్మ సాతిరిసత్యం గ్రామ స్తు లు రావులభాష పంబాల బుగ్గరాములు కంబాలపల్లి బుగ్గరాములు వైయస్సార్ మాధగోని జంగ య్యగౌడ్ రావులరాఘవ శివ చింధంజంగయ్య పూజారి రమేశ ముదిరాజ్ మొగ్రి శ్రీశైలం చిందం శ్రీశైలం గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు







**శంకర్పల్లి, వెలుతురు మార్చి27 :**
శ్రీరామ నవమిని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ మరియు మండల పరిధిలోని ఆలయాల్లో రాముల వారి కళ్యాణాన్ని భక్తులు వైభవంగా నిర్వహించా వసంతమహేంద్రరెడ్డి వేద పండితుల సమక్షంలో శాస్త్రోయుక్తంగా రాముల వారితో సీతమ్మ తల్లికి వివాహం జరిపించారు. ఈ కాల్యానోత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కా సందర్భంగా బైకులతో ర్యాలీలు, శోభయాత్రలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదానంతో పాటు పానకం, పండ్లు పంపిణీ చేశారు.

## శ్రీ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆదిభట్ల మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



**ఆదిభట్ల వెలుతురు మార్చి 27:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్లలో శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీ సీతారా మచంద్రస్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా ఆలయకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వ హించబడింది ఈకార్యక్రమంలో గ్రామపెద్దలతో పాటు ఆదిబట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి ని రంజన్ రెడ్డి గారు పాల్గొన్నారు ఈకార్యక్రమంలోబంధుమిత్రులు భక్తులు అధిక సంఖ్యలో పా ల్గొ న్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) మార్చి 27:**
చైత్ర శుద్ధ నవమి శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని వివిధ డివిజన్లో జరిపినటువంటి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ ఆ శ్రీరాముని దివ్య అనుగ్రహంతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, మాజీ రాజూ నరేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, చీవీజ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిర, సీనియర్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి, సురేందర్ యాదవ్, మెడా శ్రీనివాస్, రామ్ చందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, భరత్ గౌడ్, ఆంజనేయ వర్మ, చిరంజీవి, రాధాకృష్ణ, చింతకింద సురేష్, భాస్కరాచారి, పరుశు రాం గౌడ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## కూకట్ పల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు..

- ధర్మం, త్యాగానికి ప్రతీక శ్రీరాముడు... డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, మార్చి 27 వెలుతురు:**
శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్పల్లి నియోజకవర్గంలోని ఏ, బి బ్లాక్ పరిధిలో పలు దేవాలయాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు ఆలయ కమిటీల ఆహ్వానం మేరకు పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ సభ్యులతో కలిసి దేవాలయాల్లో పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, శ్రీరాముని జీవితం ధర్మం, కర్తవ్యబద్ధత, క్రమశిక్షణ, ఆత్మనిగ్రహం వంటి విలువలకు ప్రతీక అని అన్నారు. సకల జనుల సంక్షేమం, లోక సంరక్షణే శ్రీరామ నవమి పర్వదినం యొక్క అసలు పరమార్థమని పేర్కొన్నారు. శ్రీరాముడు సత్యపాలకుడు, ధర్మాచరణలో అచంచలుడు, ఏకపత్నీవ్రతుడు, సర్వ సద్గుణాల సమాహారమని వివరించారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం రాక్షస సంహారం చేసి రావణుడిని సంహరించిన శ్రీరాముడు మహోన్నత ప్రజాపాలకుడని కొనియాడారు. లోకకల్యాణం కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమై, భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. సీతాదేవి వ్యక్తిత్వం మహోజ్వలమైనదిగా, ఆమె జీవితం ప్రతి అడుగులోనూ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు దీపక్ జాన్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, మాజీ కార్పొరేటర్ నరేంద్రాచారి, ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మూర్తి, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, బేగంపేట్ శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి, కుక్కల రమేష్ ముదిరాజ్, వరహాల స్వామి, లక్ష్మణ్ గౌడ్, నరసింహ యాదవ్, మొయినుద్దీన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.



**కుత్బుల్లాపూర్ ( వెలుతురు ప్రతినిధి) మార్చి 27:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి పరిధిలోని ఐడిపిఎల్ కాలనీ మరియు ప్రగతి నగర్ శ్రీకల్ప కాలనీలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని శ్రీరాముల ఆశీస్సులు పొందారు. కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

### దోమకొండ గడి కోటలో జరుగుతున్న క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 27**



కామారెడ్డి జిల్లా దోమకొండ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం మాజీ జెడ్పీటిసి తీగలు తిరుమల గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని ఆయన అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు



## కూకట్పల్లి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా సురేందర్ గౌడ్ ఘన విజయం

- శుభాకాంక్షలు తెలిపిన బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్

**కూకట్ పల్లి, మార్చి 27 వెలుతురు:**
కూకట్పల్లి బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన న్యాయవాది సురేందర్ గౌడ్కు బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సురేందర్ గౌడ్ తమకు ఆత్మీయ మిత్రుడని ఆయన నాయకత్వంలో బార్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. న్యాయవాదుల హక్కుల పరిరక్షణలో సురేందర్ గౌడ్ మరింత శక్తివంతంగా ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, ఈ విజయాన్ని మరిన్ని విజయాలకు నాంది కావాలని, భవిష్యత్తులో ఆయన మరిన్ని శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

నల్గొండ వెలుతురు

## శ్రీ రామనవమి సందర్భంగా మజ్జిగ పంపిణీ



**నార్కట్‌పల్లి వెలుతురు మార్చి 27:**
శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో వాసవి క్లబ్ & వనిత క్లబ్ నార్కట్‌పల్లి సభ్యులు భక్తులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతలుగా సల్ల సతీష్, నల్లగొండ నాగరాజు, కందగట్ల శ్రీనివాస్, పసునూరి శ్రీశ్రీశైలం, మంచికంటి శ్రీనివాస్, పాల్వాయి భాస్కర్ రావు, గర్రె కళావతి సహకరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ & వనిత క్లబ్ అధ్యక్షుడు మంచికంటి సంతోష్ అంజలి, సెక్రటరీ పసునూరి సంపత్ సుమ, కోశాధికారి గర్రె వెంకన్న, పల్లెర్ల నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రామ్ నగర్ కాలనీలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**నార్కట్‌పల్లి వెలుతురు మార్చి 27:**
పట్టణంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ సీత రామచంద్ర స్వామి వారి కళ్యాణం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ జేరిపోతుల భరత్, నాగలక్ష్మి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అలాగే గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు బకారం జనార్దన్, ఆమనగంటి ఐలయ్య, జిల్లా మహేష్, భాషిర్ పాల్గొన్నారు. కాలనీ పెద్దలు మాదాసు నరేష్, చింతపల్లి బయ్యాన్న, విషం మల్లయ్య, పెరుమాండ్ల రాములు, బాజా మురళి, దార లింగస్వామి, ఈసం జయరాజు, దాసరి యాదయ్య, దాసరి నరేందర్, బాజా హేమంత్, మాదాసు యాదగిరి, రావుల రాజశేఖర్, ఎన్నమళ్ళ కిరణ్, బట్టపోతుల అజయ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు

## ఆ టెండర్ ను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం

**- బిఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి**



**యాదగిరిగుట్ట , మార్చి 27 ( వెలుతురు )**
యాదగిరిగుట్ట దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన ఓ టెండర్ దేవస్థానానికి తీవ్ర నష్టం జరిగేలా ఉందని , తక్షణమే ఈ టెండర్ను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ యాదగిరిగుట్ట పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్ కు వినతి పత్రం అందజేశారు. కొండ కింద లక్ష్మీ పుష్కరిణి వద్ద 9, 10 నెంబర్లు గల దుకాణాలలో కూల్డ్రింక్స్ , ఐస్ క్రీమ్స్ , బనియన్స్, టవల్స్ విక్రయించేందుకు ఇటీవల నిర్వహించిన టెండర్ను టెండర్దారులు సిండికేట్ గా మారి తక్కువ మొత్తంలో దక్కించుకున్నారని పాపట్ల నరహరి ఆరోపించారు. గతంలో కంటే 75% తగ్గించి తక్కువ మొత్తానికి అద్దెకు ఇవ్వడం వల్ల దేవస్థానం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. దీనివల్ల గతంలో కంటే దేవస్థానానికి తక్కువ ఆదాయం వచ్చి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని అన్నారు. దీనిపై విచారణ జరిపి ఆ టెండర్ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ మేరకు దేవస్థానం ఈవో భవాని శంకర్కు వినతి పత్రం సమర్పించగా ఆయన దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తమకు హామీ ఇచ్చారని పాపట్ల నరహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దేవపూజ అశోక్, మోతే నరసింహ , మిట్ట వెంకటేష్, మోతే బాలు , సర్దార్ , మోతే విజయ్ , కంసాని స్వామి, మోతే శంకర్, ర్యాకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27:**
గ్రామం ఇంద్రపాల్ నగరం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగిన సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్ మరియు ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, వార్డ్ మెంబెర్ లు పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,చిన్నలచ్చి శంకరమ్మ, వరికుప్పల స్వామి, రేపాక పారిజాత యాదయ్య,వడ్లకొండ లక్ష్మి మల్లేశం, రాధారపు మహేష్, నల్ల ఎల్లేష్,పంది నాగలక్ష్మి, సింగణబోయిన బాలరాజు, కప్పల మంగమ్మ రాజు,సింగణబోయిన గణేష్,రాజన్నగారి రమేష్, రవ్వ నర్సింహా, మందడి శ్రీధర్ రెడ్డి,గర్దాస్ కరుణాకర్,నిమ్మగడ్డ పద్మారావ్,బొల్ల నాగరాజు, కాటపెల్లి మహేష్, పుట్టల దానయ్య, బోనగిరి మధు, గర్దాస్ శ్రీకాంత్,నక్క వెంకటేష్, పల్లపు దుర్గయ్య,గోళ్లేపల్లి యాదయ్య,ఉత్సవ కమిటీ మిర్యాల వెంకటేష్, మల్లం రమేష్, పబ్బు రామకృష్ణ,కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలకు వెదిరె బ్రదర్స్ లక్ష విరాళం

**మునుగోడు, మార్చి 27 (వెలుతురు ):**



శ్రీరామ నవమి సందర్భంగా కొంపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం,తూర్పుగూడెంలోని శ్రీరాములవారి ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి,వెదిరె విజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల అభివృద్ధికి ఒక్కోక్క ఆలయానికి రూ.50,000 చొప్పున మొత్తం రూ.1,00,000 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు దాతలను శాలువాలు కప్పి అభినందించారు. ఈ విరాళం ద్వారా ఆలయాల అభివృద్ధికి సహకారం లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**యాదగిరిగుట్ట , మార్చి 27 ( వెలుతురు )**
యాదగిరిగుట్ట మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో మండలంలోని ఆయా గ్రామాలలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వివిధ వార్డులలో అదేవిధంగా సైదాపురం లో ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో, మైలార్ గూడెం లో సర్పంచ్ మారెడ్డి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో , మాసాయిపేటలో సర్పంచ్ కళ్లెం జహంగీర్ గౌడ్ ఆధ్వర్యంలో , సాదువెల్లి గ్రామంలో సర్పంచ్ సుంకె ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉదయం నుండి ప్రారంభమైన కళ్యాణ మహోత్సవ వేడుకలు మధ్యాహ్నం వరకు అంగరంగ వైభవంగా కొనసాగాయి . ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు భక్తులకు స్థానికులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆ తర్వాత పెద్ద ఎత్తున అన్న ప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# కోలాహలంగా సీతారాముల కళ్యాణం

**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ మార్చి 27:**
రెండవ భద్రాచలం గా పేరు గావించిన తిరుమలగిరి సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఆలయం ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధర చార్యులు వారి అర్చక బృందం మంత్రోత్సవం నడుమ కన్నుల పండుగగా అట్టహసం గా ఆలయకమిటి స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భద్రాచలంలో ని కళ్యాణం ఇక్కడ ఒకే సమయానికి జరగడం విశేషం మండల పరిదే కాకుండా జిల్లా నలుమూలల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం వీక్షించారు. కళ్యాణం కి స్వాముల వారికీ ఆలయం కమిటీ





చైర్మన్ శాగం నాగిరెడ్డి నవ్య దంపతులు స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు దంపతులు వస్త్రాలు సమర్పించారు ముఖ్య అతిధులు గా ఏసిపి చవ్వ శంకర్ రెడ్డి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనునాయక్ ఎస్ ఐ వీరశేఖర్ విచ్చేసి కళ్యాణం వీక్షించారు. ప్రత్యేక ఆకర్షణ కనబర్చిన లక్ష్యయస్కూల్ చిన్నారులు ఐదు నిమిషాల్లో సీత స్వయం వరం కళ్యాణం దృశ్యం కండ్లకి కట్టినట్టు ప్రదర్శించి ప్రత్యేకంగా అలరించారు భక్తులకి స్పందన ఫండేషన్ వారు మజ్జిగ వడపప్పు ప్రసాదం అందించారు అదేవిదంగా తిరుమలగిరి వీరాభిమన్యు యూత్ ఆధ్వర్యంలో 5000 మందికి మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేసారు అనంతరం సుమారు 400 మంది తిరుమలగిరి యువకుల చే భారత కోలాటం నిర్వహించారు. మార్కెట్ యాడ్ ఆవరణం లో తెలుగు రాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీలు నిర్వహించారు మూడు రోజులుగా అనేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి జిల్లా లోనే తిరుమలగిరి ప్రత్యేకంగా నిలిచేలా ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో పెద్దలు శాగం పెద్దిరెడ్డి రాఘవరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ తుమలపల్లి చంద్రశేఖర్ రెడ్డి చవ్వ బ్రహ్మానందరెడ్డి కాంసాని సంభశివారెడ్డి ఉప సర్పంచ్ ఇరిగి తిరుపతమ్మ శ్రీను చెరువు చైర్మన్ పిట్టల కృష్ణ పిడిగం నాగయ్య ఆవుల నాసర్ రెడ్డి నాగేండ్ల వెంకట్ రెడ్డి చవ్వ నాసర్ రెడ్డి ఇరిగి గంగయ్య పసుపులేటి కృష్ణ జూపల్లి గోపి కృష్ణ పాలకవర్గం సభ్యులు స్థానిక లీడర్ లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## నీర్నెంల గ్రామంలో ఘనంగా 'చరణ్య శ్రీ ఫౌండేషన్' లోగో ఆవిష్కరణ

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27:**
నీర్నెంల గ్రామ పంచాయతీ కార్యాలయంలో చరణ్య శ్రీ ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సమాజ సేవయే లక్ష్యంగా, గ్రామీణ అభివృద్ధి, విద్య, పర్యావరణ పరిరక్షణ మరియు మానవ హక్కుల కోసం పోరాడే ఉద్దేశంతో స్థాపించబడిన ఈ ఫౌండేషన్ లోగోను ముఖ్య అతిథులు మరియు గ్రామ ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపి దోమలపల్లి మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలవడానికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణమే ఫౌండేషన్ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చించిన ముఖ్యాంశాలు గ్రామీణ అభివృద్ధి గ్రామంలోని మౌలిక సదుపాయాల



మెరుగుదలకు కృషి చేయడం. సామాజిక బాధ్యత: పేద విద్యార్థులకు విద్యా సహాయం మరియు పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టడం. సమస్యలపై పోరాటం: సమాజంలో జరుగుతున్న అక్రమాలపై ప్రశ్నిస్తూ, పారదర్శకమైన పాలన కోసం బాధ్యత వహించడం. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, హనుమాన్ యువజన సంఘం ప్రతినిధులు మరియు స్థానిక యువత అధిక సంఖ్యలో పాల్గొని, ఫౌండేషన్ ఆశయాలను కొనియాడారు. లోగో ఆవిష్కరణ అనంతరం ఫౌండేషన్ భవిష్యత్తు ప్రణాళికలను సభ్యులకు వివరించారు.

## సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న పున్న కైలాష్ నేత





**మునుగోడు, మార్చి 27 (వెలుతురు):**
శ్రీరామ నవమి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం, కొంపల్లి గ్రామంలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ,రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు,గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్ పల్లి వెలుతురు మార్చి 27:**
శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, నార్కట్ పల్లి, చిట్యాల మండలాలలోని పలు రామాలయాలలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. నేడు కన్నుల పండుగలా నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవాలను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీ రామనవమి పర్వదినం మనకు ధర్మం, న్యాయం, ప్రజాహితం అనే విలువలను గుర్తుచేసే పవిత్రమైన రోజని తెలిపారు. శ్రీరాముడు తన పాలనలో ప్రజల సంక్షేమం, సమానత్వం, న్యాయం అనే అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రామరాజ్యాన్ని స్థాపించారని పేర్కొన్నారు. అలాగే నాటి రామరాజ్య స్ఫూర్తిని కేసీఆర్ గారు ఆదర్శంగా తీసుకుని పదేండ్ల పాలనలో ప్రతి వ్యక్తి సంతోషంగా, భద్రంగా జీవించేలా పరిపాలన సాగించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ గారి నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు శ్రీరాముడి పాలనకు ప్రతిబింబంగా నిలిచాయని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, దళిత బంధు, బీసీ బంధు వంటి పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలిచాయని, అలాగే నీటిపారుదల ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడ్డాయని వివరించారు. శ్రీరాముడి పాలనలో నీతి, న్యాయం, ధర్మం, పారదర్శకత, ప్రజల పట్ల నిబద్ధత ఎలా ఆదర్శంగా నిలిచిందో, అదే విధంగా కేసీఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందన్నారు. ఈ శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ప్రజలందరూ శ్రీరాముడి ఆశీస్సులతో సుఖశాంతులు, ఆరోగ్యం, ఐశ్వర్యం పొందాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు.



## రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ ప్రధాన కార్యదర్శి యదాస్ యాదయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27:**
బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా నూతనంగా ఎన్నికైన ఎండి మజీద్ మరియు ప్రధాన కార్యదర్శి యాదాసు యాదయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన కొమ్మాయిగూడెం సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది..

# కూకట్‌పల్లిలో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవం..

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**



**కూకట్ పల్లి, మార్చి 27 వెలుతురు:**
శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గంలో భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంతో పాటు వివేకానంద డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి సీతారాముల కళ్యాణాన్ని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శ జీవితం సమాజానికి మార్గదర్శకమని, ధర్మం, న్యాయం, కర్తవ్యబద్ధత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్విన్ కాలనీలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

**- కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న జిల్లా గణేష్ నేత...**



**కూకట్ పల్లి, మార్చి 27 వెలుతురు:**
శ్రీరామ నవమి సందర్భంగా అల్విన్ కాలనీ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా గణేష్ నేత కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. శంశిగూడ ప్రాంతంలోని దత్తాత్రేయ కాలనీ, ఉజ్జయినీ మహంకాళి నగర్, ఆశా నగర్, ఎంటీఆర్ నగర్, శివమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లోని దేవాలయాల్లో జరిగిన కళ్యాణోత్సవాలను దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి సీతారాముల ఆశీర్వాదాలు పొందారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని జీవితం ధర్మం, నీతి, కర్తవ్యబద్ధతకు ప్రతీక అని, ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.జఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూకట్ పల్లి బార్ ఎన్నికలు హోరాహోరీగా ముగింపు...

**- కొత్త కార్యవర్గానికి న్యాయవాదుల మద్దతు..**



అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి,



ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్

**కూకట్ పల్లి, మార్చి 27 వెలుతురు:**
కూకట్ పల్లి కోర్టు బార్ కౌన్సిల్‌కు సంబంధించిన ఎన్నికలు గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో న్యాయవాదులు భారీ సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోటీ వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో కొత్త కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్ష పదవికి గోవర్ధన్ రెడ్డి విశేష మెజారిటీతో గెలుపొందగా, ప్రధాన కార్యదర్శిగా కె. సురేందర్ గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి. సత్యనారాయణ, కె. శ్రీదేవి ఎంపికయ్యారు. అలాగే సంయుక్త కార్యదర్శిగా శివ ప్రసాద్ గౌడ్, కోశాధికారిగా కె. గోపాల్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. క్రీడా కార్యదర్శిగా ఎన్. రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వి. శ్రీలత ఎన్నికయ్యారు. మహిళా ప్రతినిధిగా చి. ప్రత్యూష ఎన్నిక కావడం విశేషం. ఇక కార్యవర్గ సభ్యులుగా సోను మిత్తల్, ఎస్. ధనలక్ష్మి, టి. శ్రీకాంత్, ఎం. నవీన్ కుమార్, ఎస్. సందీప్ రెడ్డి, జి. కళ్యాణి, వి. అరవింద్ ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు న్యాయవాదులు అభినందనలు తెలుపుతూ, వారి పదవీకాలంలో బార్ అభివృద్ధికి కృషి చేసి న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

# కాప్రాలో చలివేంద్రం ఏర్పాటు ఎండల మధ్య ప్రజలకు చల్లని ఉపశమనం




**కాప్రా, మార్చి 27 వెలుతురు:**
వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కాప్రా ఎమ్మార్వో కార్యాలయం ఎదుట చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని ప్రశాంత్ కార్తీ పీపుల్స్ ఫౌండేషన్ చైర్మన్ ఆలకుంట్ల ప్రశాంత్ కార్తీ పేర్కొన్నారు. మండుతున్న ఎండల్లో ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఈ సేవా కార్యక్రమం వారికి ఉపశమనాన్ని కలిగిస్తుందని అన్నారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చే సంస్థలు మరియు వ్యక్తులు సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తారని పేర్కొన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారుతుందని, ఇలాంటి చలివేంద్రాల ఏర్పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఇకపై కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని ఆయన తెలిపారు. స్థానికులు, ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దుర్గ ప్రసాద్, నరేష్ రెడ్డి, మధు గౌడ్, చందు రెడ్డి, అవినాష్ రెడ్డి, కిరణ్, అనిల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా డిఎల్ పాండు

**- తన ముప్పై ఏళ్ల కెరీర్ లో సింహభాగం హైకోర్టుకే అంకితం**
**- మాటలే కాదు చేతలు కూడా తన ప్రత్యేకం...!**
**- డిఎల్ పాండు జీపీగా కూడా సేవాలందించిన అనుభవం....**
**- పాలమూరు బీసి బిడ్డగా ప్రత్యేక గుర్తింపు...**
**- ఉపాధ్యక్ష పదవికి ఐదుగురు పోటీ చేయగా 402 ఓట్ల మెజారిటీ...**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 27, :**
తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థాన బార్ అసోసియేషన్ ఎన్నికలు (హై కోర్టు)లో నిన్నటిరోజున జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్ష పదవికి ఐదుగురు పోటీ పడగా డి ఎల్ పాండు 402 ఓట్ల బారి అధిక్యంతో తన సమీప అభ్యర్థిపై గెలుపొందారు. డి ఎల్ పాండు తన న్యాయవాద వృత్తిలో సింహభాగం పూర్తిగా హైకోర్టులోనే ప్రాక్టీస్ చేయటం,తెలంగాణ రాష్ట్ర హై కోర్టు జీపీగా కూడా పనిచేసిన అనుభవం అందరికి చేదోడుగా ఉండటం వల్ల ఈ తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానంలో ఉపాధ్యక్షుడుగా గెలుపు సాధించటం పట్ల తోటి న్యాయవాదులు సంతోషం వ్యక్తం చేశారు. ఇక ఇదిలా ఉంటే పాలమూరు బిడ్డగా నాగర్ కర్నూల్ జిల్లా వాసిగా మొదటి జనరేషన్ న్యాయవాదిగా పాండు ఇంతటి పోటీ ప్రపంచంలో ఈ స్థాయికి ఎదగటం పట్ల ఆ ప్రాంత వాసులు సైతం హర్షం వ్యక్తం చేశారు. పాండు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పాలమూరు ప్రాఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత పెంచాలని కొనియాడారు. ఈ గెలుపులో కొందరు సామాజిక వర్గాల న్యాయ వాదులు, అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు డాక్టర్ ఆంజినేయులు ముదిరాజ్ , జి. గిరిబాబు ముదిరాజ్, చిల్లా ముదిరాజ్ తదితరులు కూడా పాల్గొని సహకారం అందజేశారని తెలియజేశారు.

# స్వప్నలోక్ లో ఘనంగా సీతారామ కల్యాణం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 27**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వప్నలోక్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శుక్రవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని స్వప్నలోక్ కార్యవర్గం, కాలనీవాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారని ఆలయ అర్చకులు శ్రీహర్ష తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ రామనవమి సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో అఖండ నామము, సుప్రభాతసేవ, మూల విరాట్లకు, ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకం, మంగళస్నానం, సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీ సేవలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, వైస్ ఛైర్ పర్సన్ కాసర్ల గోదావరి స్వామి, 11వ వార్డ్ కౌన్సిలర్ రాణి శ్రీనివాస్, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ పట్టాభిరామ, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం...

**కరీంనగర్ వెలుతురు మార్చి 27:**
కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పట్టాభిరామ , శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం రోజున శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుక లుఅంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు తిరునగిరి వెంకటాద్రి స్వామి, తిరునగిరి హర్షవర్ధన్ స్వామి ల వేదమంత్రోత్సవాల తో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక కన్నుల పండుగ గా కొనసాగింది. ఈ సందర్భంగా వేద పండితులు తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ ధర్మరక్షణలో, ఆదర్శ పరిపాలనకు నిదర్శనం మన శ్రీరామచంద్రుడన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు శ్రీ రామచంద్ర ప్రభువేనన్నారు. హిందూ బంధువులందరూ రాముడి అడుగుజాడల్లో నడుస్తూ , ధర్మబద్ధంగా జీవిస్తూ, ఐక్యంగా ముందు కొనసాగాలన్నారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 18న తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ ( సుభాష్ నగర్ ) లో నిర్వహిస్తున్న హిందు సమ్మేళనం ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందూ ఐక్యతనే హిందూ సమాజానికి పెద్ద బలం లాంటిదన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కళ్యాణ మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులకుతీర్థ, ప్రసాదము, అన్న ప్రసాద వితరణ చేపట్టారు . కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ లను దేవాలయ కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలో శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయ ధర్మకర్తల సేవాసమితి అధ్యక్షులు చిందం నరసయ్య, గడప శేఖర్, సల్ల రాజయ్య, మల్లేశం, సిరిపురం శ్రీనివాస్, చిందం ముత్యం , ఐతం వెంకన్న, శంకర శర్మ , బూట్ల కర్ణాకర్ , రాజేందర్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, కుమార్, మొగిలి , మధు, మహేందర్, మృత్యుంజయం , భరత్, చిందం అంజి, కొత్తూరి శ్రీనివాస్ , సాయి, అక్షయ్ లతోపాటు మహిళా భక్తులు తదితరులు అశేష సంఖ్యలో పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణ రెడ్డి నీ సన్మానించిన బిఆర్కే కాన్వెంషన్ హాల్ ఎండీ ఖలీల్






**చౌటుప్పల్ వెలుతురు మార్చి 27:**
శుక్రవారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటి లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణ రెడ్డి గారినీ బిఆర్కే కాన్వెంషన్ హాల్ తరుపున ఎండీ ఖలీల్ మర్యాదపూర్వకంగా శాలువాతో చిరు సత్కారం సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మునుగోడు కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ జిల్లా నాయకులు బిట్టు సత్యం పాలకూరి నాగరాజుగౌడ్ చాపల నరసింహ పాలుట్ల ప్రేమ్ కుమార్ లింగ స్వామి ముదిరాజ్ జీవన్ అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సిరిపురంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 27:**
మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల కళ్యాణం దేవస్థానం ఆవరణలో ఘనంగా,నిర్వహించారు.గ్రామ ప్రజలు ఈ కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనుల విందుగా వీక్షించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి నూతన పట్టు వస్త్రాలు సిరిపురం చేనేత సహకారం సంఘం వారు సమర్పించగా, తలంబ్రాలు గ్రామపంచాయతీ తరపున సమర్పించారు. కళ్యాణం అనంతరం 1996-97 సంవత్సరం పూర్వ విద్యార్థులు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అప్పం రామేశ్వరం దంపతులు, రామాలయ చైర్మన్ అప్పం రామేశ్వరం,సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్,ఉప సర్పంచ్ మూడుదుడ్ల అనుష,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్,మాజీ సర్పంచ్ బడుగు రమేష్,కట్ట దశరథ్ రెడ్డి, జెల్లా లక్ష్మీనారాయణ,మరియు వార్డు సభ్యులు మరియు ఆలయ ధర్మకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జిన్నారం మున్సిపాలిటీ లో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**జిన్నారం వెలుతురు మార్చి 27:**
శ్రీరామ నవమి సందర్భంగా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నారం, కొడకంచి, అందూర్ గ్రామాలలో రామాలయంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై, సీతా రాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "శ్రీరాముని జీవితం ధర్మానికి, న్యాయానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. రామ నవమి వంటి పవిత్ర పర్వదినాలు భక్తుల మనస్సులో భగవంతుడి విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయి. సమాజంలో మానవతా విలువలు పెరిగేలా ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు దోహదపడతాయి" అని పేర్కొన్నారు.

# మాదారంలో వైభవంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు సీతారాముల కల్యాణ మహోత్సవం

**- దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి : కాట శ్రీనివాస్ గౌడ్**





**గడ్డపోతారం వెలుతురు మార్చి 27:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి 42 అడుగుల విగ్రహ ప్రతిష్ట మరియు సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సీతారాముల వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇంద్రేశం మున్సిపాలిటీ లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

**- దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్**





**ఇంద్రేశం వెలుతురు మార్చి 27:**
శ్రీరామనవమి సందర్భంగా ఇంద్రేశం మున్సిపాలిటీ లోని చిన్నకంజర్ల గ్రామం, పి ఎన్ ఆర్ కాలనీ, రాయల్ ఇంద్రప్రస్థ కాలనీలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సీతారాముల వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుణ్య దంపతులైన సీతా రాముల శుభాశీస్సులతో అందరి మనసులు ఎప్పుడూ మంచి ఆలోచనలతో ఉండాలని ఆశిస్తూ అందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు





**మునుగోడు, మార్చి 27 ( వెలుతురు):**
మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన సతీమణి లక్ష్మీతో కలిసి పాల్గొన్నారు.కొంపల్లి హనుమాన్ ఆలయం, కొంపల్లి శివారు తూర్పుగూడెం,చీకటి మామిడి గ్రామాల్లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మునుగోడు పట్టణంలో జరిగిన ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని 15 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించారు. హనుమాన్ ఆలయంలో జరిగిన వేడుకల్లో అన్నప్రసాద వితరణను దంపతులు ప్రారంభించారు. అనంతరం పురాతన శివరామ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు శాలువాలతో సత్కరించారు.శ్రీరామనవమి పురస్కరించుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ యాజమాన్యంపై ఎస్ఎఫ్ఐ ఆగ్రహం

**- సిబిఎస్సి ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపణ...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ కేంద్రంలో వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ మోసం చేస్తున్న యాజమాన్యంపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి. రాజేష్, జిల్లా కార్యదర్శి కె. సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్‌లో వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ యాజమాన్యం సిబిఎస్సి ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కూడా లేని విధంగా జహీరాబాద్‌లో ఒక్క నర్సరీ ఫీజు 85 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, అడ్మిషన్ ఫీజు, బుక్స్, యూనిఫాం, బస్, స్పోర్ట్స్ ఫీజులు కలిపి ఒక్కో విద్యార్థి నుంచి సుమారు లక్ష యాభై వేల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ జిల్లా విద్యాధికారులు, డివిజన్ మరియు మండల విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న వుడ్ రాక్ వరల్డ్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రిషి, నాయకులు వంశీ, కృష్ణ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**గుండాల, మార్చి 27 (వెలుతురు):**
గుండాల మండలంలోని గంగాపురం, మరిపడిగా, వెల్మజాల, సీతారాంపురం, సుద్దాల, రామారం, బండకొత్తపెల్లి, వస్తాకుండూర్, నూనెగూడెం, వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రామాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి గరుడసేవను వైభవంగా నిర్వహించారు. గరుత్మంతుడి విగ్రహంపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ వీధుల్లో భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. వివిధ గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు గ్రామ పెద్దల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలతో కళ్యాణ మండపానికి ఊరేగింపుగా చేరుకుని స్వామివారికి సమర్పించారు. ఆలయ ఆవరణలో అందంగా





అలంకరించిన కళ్యాణ మండపంలో వేద పండితుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, భక్తి భావం మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని తెలిపారు.అన్నదాన కార్యక్రమం నిర్వహణ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ధర్మపురం లో ఘనంగా శ్రీ సీతరాముల కళ్యాణం

**మోత్కూర్, మార్చి 27,(వెలుతురు న్యూస్ ):**
మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి ధర్మపురంలో స్థానిక ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది.గ్రామ ప్రజలందరు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.10 వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు కళ్యాణ కార్యక్రమాన్ని అన్నీ తానై చూసుకున్నాడు. పూజారి ప్రదీప్ శర్మ కళ్యాణాన్ని జరిపించారు .కళ్యాణానికి బి. ఆర్. ఎస్. జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి హాజరయ్యారు.కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేంద్రనాద్,బి. ఆర్. ఎస్.మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, గజ్జి మల్లేష్, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య,దాసరి తిరుమలేష్,5వ వార్డు అధ్యక్షులు పద్మారెడ్డి,అనంతరెడ్డి, యశ్వంతా చారి,మొరిగాల శ్రీను,హన్మంత్,జిట్ట సాయి,నరేష్,ఉప్పల రమేష్, కూరెళ్ల రమేష్, అశోక్, మహేందర్, రాగిరి సుధీర్





# నేడే జహీరాబాద్‌లో ప్రత్యేక జాతీయ లోక్ అదాలత్

**- క్రిమినల్, సివిల్, డ్రంకెన్ డ్రైవింగ్, ఈ-పెట్టీ కేసుల పరిష్కారానికి అవకాశం...**

**- జహీరాబాద్ టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఈ నెల 28వ తేదీన (శనివారం) ప్రత్యేక "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించనున్నట్లు టౌన్ ఎస్ఐ కె. వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమం ఉదయం 10:00 గంటలకు జహీరాబాద్ కోర్టు సముదాయంలో నిర్వహించబడనుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజీ పడగలిగే కంపౌండబుల్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులు అలాగే మద్యం సేవించి వాహనం నడపడం వంటి కేసులు మరియు ఈ-పెట్టీ కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. పోలీసుల ప్రకారం, చాలా కాలంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న చిన్న



చిన్న వివాదాలను ఈ లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. కేసులు ఉన్న వ్యక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కోర్టు చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా తక్కువ సమయంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే ప్రజలు, సంబంధిత కేసులు ఉన్న వారు తప్పనిసరిగా కోర్టుకు హాజరై తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని టౌన్ ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.



# కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

**- వేలాది మంది భక్తుల సమక్షంలో ఘనంగా శ్రీరామ నవమి ఉత్సవాలు భక్తులకు అన్నదానం...**

**జహీరాబాద్ వెలుతురు, మార్చి 27:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూర్ (బి) శివారులోని మధునగర్ కోదండ రామాలయంలో శుక్రవారం శ్రీరామ నవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీరామునికి ప్రత్యేక అర్చనలు చేశారు.మధ్యాహ్నం వేదమంత్రాల నడుమ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు చల్లుతూ సాంప్రదాయబద్ధంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించగా వేలాది మంది భక్తులు ఈ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో తిలకించారు. దైవ దర్శనం కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బారులు తీరారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు సత్యనారాయణ బ్రదర్స్ అవసరమైన వసతులు కల్పించారు. జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశినాథ్ తన సిబ్బందితో కలిసి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం మీద కోదండ రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి.



# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తాం

**- దిగ్వాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ**

**- లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఆత్మ కమిటీ చైర్మన్ పట్లోళ్ల రామలింగారెడ్డి...**





**జహీరాబాద్ వెలుతురు మార్చి 27:**
అర్హులైన ప్రతి పేదవారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ పట్లోళ్ల రామలింగారెడ్డి అన్నారు. శుక్రవారం కోహిర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు భూమిపూజ చేసి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ ప్రపంచంలో ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవంతో కూడిన సొంత నివాసం ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గూడు లేని పేదవారిని గుర్తించి వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. దిగ్వాల్ గ్రామంలో మొదటి దశలోనే అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్నామని, త్వరలోనే గ్రామంలోని ప్రతి అర్హుడికి ఇళ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పట్టణం మరియు గ్రామాల్లో పేదవారి ఇళ్ల సమస్యను పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవాడు గూడు లేకుండా ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం అయ్యే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు గాబ్రియేల్, యాదగిరి, చంద్రప్ప, నారాయణ, సీనియర్ నాయకులు మొహమ్మద్ షౌకత్ అలీ, మొహమ్మద్ తహెసిన్, మొహమ్మద్ జహీర్, మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ అలిమొద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ సెంట్రల్ చర్చి ఆస్తిని 99 ఏళ్ల లీజుకు ఇవ్వాలన్న ప్రయత్నం

**- చర్చి సభ్యుల తీవ్ర ఆందోళన...**

**- మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన చర్చి సభ్యులు...**





**జహీరాబాద్ వెలుతురు మార్చి 27 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని రెవ. జి.బి. గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి సొసైటీ సభ్యులు శుక్రవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించి పలు సంచలన ఆరోపణలు చేశారు. చర్చి ఆస్తిని అభివృద్ధి పేరుతో 99 సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని వారు తీవ్రంగా ఆరోపించారు. మిషనరీ రెవ. జి.బి. గార్డెన్ పేద మరియు నిరక్షరాస్యుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ఈ చర్చి ప్రాంగణాన్ని పవిత్రమైన బహుమతిగా ఇచ్చారని తెలిపారు. అలాంటి ఆస్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ లీజుకు ఇవ్వకూడదని సంఘ సభ్యులు స్పష్టం చేశారు.

**1931లో స్థాపించిన ఎంఆర్‌హెచ్ స్కూల్‌ను కావాలనే బలహీనపరుస్తున్నారని ఆరోపణ:**

1931లో మిషనరీల ద్వారా స్థాపించబడిన ఎంఆర్‌హెచ్ స్కూల్ ఒకప్పుడు 1500 మందికి పైగా విద్యార్థులతో ప్రముఖ విద్యాసంస్థగా నిలిచిందని తెలిపారు. ప్రస్తుతం స్కూల్‌ను కావాలనే బలహీనపరుస్తున్నారని సంఘ సభ్యులు ఆరోపించారు. గతంలో ఈ సంస్థకు ప్రతి సంవత్సరం సుమారు 80 లక్షల రూపాయలకు పైగా విదేశీ నిధులు (ఫీజ=ూా) వచ్చేవని, కానీ ఆ నిధుల దుర్వినియోగం మరియు సరైన ఆడిట్ నివేదికలు సమర్పించకపోవడం వల్ల 2021 నుండి నిధులు నిలిపివేయబడ్డాయని పేర్కొన్నారు.

**టీచర్లకు 40 నెలలుగా జీతాలు లేవు హాస్టల్ దుస్థితిపై ఆందోళన:**

స్కూల్ టీచర్లు మరియు సిబ్బందికి గత 40 నెలలుగా జీతాలు ఇవ్వలేదని సభ్యులు ఆరోపించారు. చర్చ్ సభ్యుల విరాళాలతో కేవలం రెండు నెలల జీతాలు మాత్రమే చెల్లించారని తెలిపారు. ఒకప్పుడు వందలాది విద్యార్థులతో నిండిపోయిన హాస్టల్ ప్రస్తుతం కేవలం 25 మంది విద్యార్థులతో కొనసాగుతోందని, వారికి సరైన ఆహారం మరియు సదుపాయాలు కూడా అందడం లేదని పేర్కొన్నారు.

**ప్రైవేట్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆస్తులను లీజుకు ఇవ్వాలన్న కుట్ర : సభ్యుల ఆరోపణ**

2016లో పారదర్శకత లేకుండా ఒక ప్రైవేట్ ట్రస్ట్ ఏర్పాటు చేసి చర్చ్‌లను బలవంతంగా అందులో చేర్చేందుకు ప్రయత్నిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. చర్చి మరియు విద్యాసంస్థలకు చెందిన ఆస్తులను దీర్ఘకాల లీజుకు ఇచ్చినా అద్దెల వివరాలు ఎక్కడా వెల్లడించడం లేదని తెలిపారు. వికారాబాద్ ప్రాంతంలో ఉన్న ఆస్తుల అద్దెలు, రోడ్డు విస్తరణ కోసం వచ్చిన కోట్ల రూపాయల నిధులు కూడా దుర్వినియోగం అయ్యాయని సభ్యులు ఆరోపించారు. కొన్ని విలువైన భూములను అమ్మేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

**బిషప్ బృందం చర్చి ప్రాంగణంలోకి రావడానికి ప్రయత్నం ఉద్రిక్తత:**

ఈ సందర్భంగా బిషప్ రెవ. సిమియోన్, డి.ఎస్ ఎస్. హెర్బర్ట్ మరియు వారి బృందం కొంతమంది బౌన్సర్లతో కలిసి చర్చి ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, చర్చి సభ్యులు ఐక్యంగా నిలబడి వారిని అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ సమయంలో బౌన్సర్లతో కలిసి చర్చి సభ్యులపై దాడి చేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపించారు.

**చర్చి ఆస్తులను కాపాడేందుకు ఐక్య పోరాటం పూర్వ విద్యార్థులకు పిలుపు:**

చర్చి ఆస్తిని 99 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడం అన్యాయమని పేర్కొంటూ, చర్చి హక్కులు మరియు ఆస్తులను కాపాడేందుకు సంఘం ఐక్యంగా పోరాడుతుందని సభ్యులు తెలిపారు. 1931 నుండి ఈ స్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు, అన్ని మతాలకు చెందిన ప్రజలు తమకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవ. జి.బి. గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి సొసైటీ సభ్యులు టి. వినయ్ కుమార్, ఎన్. మోసెస్, ఏం. శాంతి కుమార్, ఏ. సత్యనారాయణ, బి. దేవాదాస్, ఇజ్రాయెల్ బాబీ, డాక్టర్ ఎన్. జనార్దన్, జోసెఫ్ స్టార్లిన్, వై. ఉల్లాస్, జగనాథ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# జంతువులు మనుషుల కంటే ఎక్కువ మానవత్వం చూపిస్తున్నాయా?



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

*నేడు మనం జీవిస్తున్న ఆధునిక యుగంలో, మానవత్వం అనే పదం ఒక విచిత్రమైన విరుద్ధతను కలిగి ఉంది. మనం మానవులం కాబట్టి, మానవత్వం అనేది సహజంగానే మన స్వభావానికి సంబంధించినదని, అది మన పేటెంట్ హక్కు అని భావిస్తాం. కానీ చుట్టూ జరుగుతున్న సంఘటనలను నిశితంగా పరిశీలిస్తే, ఒక అసహజమైన, కొంత బాధాకరమైన ప్రశ్న మనసులో మెదులుతుంది ప్రస్తుత కాలంలో జంతువులు మనుషుల కంటే ఎక్కువ మానవత్వం చూపిస్తున్నాయా? ఈ ప్రశ్న కేవలం భావోద్వేగపూరితమైనది కాదు, ఇది మన ఉనికిని, మన విలువలను పునర్నిర్వచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.*

**ప్రకృతి అద్దంలో ప్రతిబింబిస్తున్న కరుణ:**

గత కొన్ని దశాబ్దాలుగా, జంతువుల ప్రవర్తనపై జరుగుతున్న అంతర్జాతీయ శాస్త్రీయ పరిశోధనలు మనకు అద్భుతమైన నిజాలను వెల్లడి చేస్తున్నాయి. ఏనుగులు తమ మృతదేహాల వద్ద గుమిగూడి నిశ్శబ్దంగా దుఃఖం వ్యక్తం చేయడం, డాల్ఫిన్లు సముద్రంలో గాయపడిన తమ సహచరులను నీటి పైకి నెడుతూ అవి శ్వాస తీసుకోవడానికి సహాయం చేయడం, కుక్కలు అపరిచితుల ప్రాణాలను రక్షించడానికి తమ ప్రాణాలను పణంగా పెట్టడం వంటివి కేవలం కథలు కావు. ఇవి ప్రకృతి మనకు చూపిస్తున్న సత్యాలు. కేరళలోని ఒక చిన్న గ్రామంలో జరిగిన ఒక హృదయ విదారక సంఘటన ఈ విషయాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఒక గర్భిణీ ఏనుగు ఆకలితో ఉన్నప్పుడు, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు పైనాపిల్‌లో శక్తివంతమైన పేలుడు పదార్థం ఉంచి ఆహారంగా ఇచ్చారు. అది తిన్న వెంటనే దాని నోరు, నాలుక ఛిద్రమయ్యాయి. భయంకరమైన నొప్పితో, ఆ దీనమైన జీవి సమీపంలోని నదిలోకి వెళ్లి నిలబడింది. బహుశా ఆ నీటి చల్లదనం తన మండే బాధను కొంత తగ్గించగలదని అది ఆశించి ఉండవచ్చు. ఆ ఏనుగు మరణించినప్పుడు దాని కళ్ళలో నీరు ఉంది, కానీ ఆశ్చర్యకరంగా ఆ కళ్ళలో ప్రతీకారం లేదు, మనుషులపై కోపం లేదు. ఉంది కేవలం ఒక నిశ్శబ్ద వేదన మాత్రమే. అదే సమయంలో, మానవ సమాజం సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, చిన్న చిన్న విషయాలకే హింసాత్మకంగా స్పందిస్తూ తన ఉనికిని కోల్పోతోంది.

**మానవత్వం యొక్క అసలు సిసలు సత్యస్వరూపం:**

అసలు మానవత్వం అంటే ఏమిటి? దయ, కరుణ, సహానుభూతి, త్యాగం మరియు నిస్వార్థం ఈ ఉన్నతమైన గుణాల సమాహారమే మానవత్వం. కానీ నేడు మన సమాజంలో ఈ విలువలు ఎంతవరకు మిగిలి ఉన్నాయి? ప్రతిరోజూ వార్తాపత్రికలు తిరగేస్తే మనకు కనిపించేది దోపిడీలు, హత్యలు, అవినీతి మరియు స్వార్థపూరిత రాజకీయాలు. మతం, కులం, ప్రాంతం మరియు భాష పేరుతో మనుషులు విడిపోతున్నారు. ఈ అంతులేని విభజనల మధ్య, జంతువుల ప్రవర్తన మనకు ఒక స్వచ్ఛమైన అద్దంలా కనిపిస్తోంది. విశ్వవిద్యాలయాలలో జరిపిన అనేక అధ్యయనాలు జంతువుల్లో సహానుభూతి (Empathy) మరియు ప్రాథమిక నైతికత (Morality) ఉన్నాయని నిరూపించాయి. ప్రయోగశాలల్లోని కోతులు తమ తోటి కోతి బాధపడుతుంటే, తమకు లభించే ఆహారాన్ని కూడా త్యాగం చేయడం గమనించారు. ఎలుకలు బంధనంలో ఉన్న తమ తోటి ఎలుకలను విడిపించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తాయి. కాకులు గాయపడిన తమ జాతి పక్షులకు ఆహారం తెచ్చి నోటికి అందిస్తాయి. ఇవన్నీ కేవలం జీవవైజ్ఞానిక ప్రవృత్తులు (Instincts) మాత్రమేనా? లేక అవి మనం కోల్పోతున్న మరింత లోతైన భావోద్వేగ స్పృహను సూచిస్తున్నాయా?

**సమాజపు విలువల క్షీణత మరియు జంతువుల గొప్పతనం:**

ముంబైలోని ఒక రద్దీగా ఉండే రైలు స్టేషన్‌లో జరిగిన సంఘటన మనల్ని ఆలోచింపజేస్తుంది. ఒక కుక్క తన స్నేహితుడైన మరో కుక్కను రైలు ఢీకొన్నప్పుడు, ఆ గాయపడిన స్నేహితుడిని రక్షించడానికి గంటల తరబడి అక్కడే కూర్చుంది. రైళ్లు వచ్చినప్పుడల్లా తన ప్రాణాలకు తెగించి ఆ గాయపడిన కుక్క మీద పడుకుని రక్షణ కవచంలా నిలిచింది. ఈ దృశ్యం చూసిన వేలాది మంది ప్రయాణికులు ఆశ్చర్యపోయారు. కానీ అదే రైలు పట్టాలపై మనుషులు పడి ఉంటే, ఎంతమంది తమ ప్రయాణాన్ని ఆపి సహాయం చేయడానికి ముందుకు వస్తారు? నేటి యాంత్రిక జీవనంలో, రోడ్డు ప్రమాద బాధితులను చూసి కూడా చూడనట్లు వెళ్లిపోయే బైస్టాండర్ ఎఫెక్ట్ మనుషులలో పెరిగిపోతోంది. అలాస్కా సముద్ర తీరంలో ఒక తిమింగలం మత్స్యకారుడిని తన రెక్కలతో కప్పివేసి, సమీపంలో ఉన్న సొరచేప దాడి నుండి రక్షించిన సంఘటన శాస్త్రవేత్తలను విస్మయానికి గురిచేసింది. అలాగే, ఆఫ్రికా అడవుల్లో గొరిల్లాలు తమ ఎన్క్లోజర్‌లో పడిపోయిన చిన్న పిల్లలను ఎంతో సున్నితంగా పట్టుకుని రక్షకులకు అప్పగించిన సందర్భాలు ఉన్నాయి. ఈ సంఘటనలు జంతువుల్లో సహజంగానే దాగి ఉన్న కరుణను, రక్షణ భావాన్ని ప్రదర్శిస్తున్నాయి. మరి అత్యున్నత మేధస్సు కలిగిన మానవుడు ఎందుకు ఇంత కఠినంగా మారుతున్నాడు?

**శాస్త్రీయ కోణం: భావోద్వేగాల జీవశాస్త్రం:**

ఆధునిక న్యూరోసైన్స్ పరిశోధనలు మనకు ఒక ఆసక్తికరమైన విషయాన్ని చెబుతున్నాయి. జంతువుల మెదళ్లలో కూడా మానవులలాగే భావోద్వేగాలను నియంత్రించే భాగాలు (Limbic System) ఉన్నాయి. ముఖ్యంగా క్షీరదాలలో ఆక్సిటోసిన్ అనే హార్మోన్ విడుదలవుతుంది, దీనినే ప్రేమ హార్మోన్ అని పిలుస్తారు. ఇది కేవలం మనుషుల్లోనే కాదు, కుక్కలు, ఏనుగులు మరియు డాల్ఫిన్లలో కూడా బంధాలను బలపరుస్తుంది. డ్యూక్ యూనివర్సిటీలో జరిపిన పరిశోధనల ప్రకారం, కుక్కలు మానవుల ముఖ కవళికలను బట్టి వారి మూడ్‌ను అర్థం చేసుకోగలవు. యజమాని బాధలో ఉంటే అవి కూడా విచారాన్ని ప్రదర్శిస్తాయి. ఎంమోరి యూనివర్సిటీ పరిశోధకులు కుక్కల మెదళ్లను ఎంఆర్ఐ స్కాన్ చేసి చూసినప్పుడు, ప్రేమ మరియు ప్రశంసలు పొందినప్పుడు వాటి మెదడులో కలిగే స్పందనలు చిన్న పిల్లల స్పందనలతో సమానంగా ఉన్నాయని గుర్తించారు. అంటే, భావోద్వేగాల పరంగా జంతువులు మనకు ఏమాత్రం తీసిపోవు, కొన్నిసార్లు అవి మనకంటే ముక్కుసూటిగా స్పందిస్తాయి.

**డిజిటల్ యుగంలో మనిషి ఒంటరితనం:**

ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో మనం విచిత్రమైన పరిస్థితిలో ఉన్నాం. మనం ప్రపంచంతో నిరంతరం కనెక్ట్ అయి ఉన్నా, అంతర్గతంగా ఎంతో ఒంటరిగా అనుభూతి చెందుతున్నాం. స్మార్ట్‌ఫోన్ స్క్రీన్లు మన మధ్య గోడలుగా మారాయి. వేలమంది ఫ్రెండ్స్ ఫేస్‌బుక్‌లో ఉన్నా, నిజమైన కష్టం వచ్చినప్పుడు ఓదార్చే గుండె కరువవుతోంది. పెరుగుతున్న మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలు మరియు సామాజిక విద్వేషాలు మనం మానవీయంగా పతనమవుతున్నామని చెప్పడానికి నిదర్శనాలు. కొంతకాలం క్రితం ఒక నగరంలో జరిగిన సంఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది. ఒక వృద్ధురాలు నడిరోడ్డుపై స్పృహ తప్పి పడిపోతే, వందలాది మంది ఆమెను దాటుకుని వెళ్లారు. కొందరు ఆ దృశ్యాన్ని తమ ఫోన్లలో రికార్డ్ చేశారు, కానీ ఎవరూ ఆమెకు మంచినీరు ఇవ్వడానికి కూడా ప్రయత్నించలేదు. చివరికి ఒక వీధి కుక్క ఆమె పక్కన చేరి, ఎవరైనా రావాలని మొరపెట్టుకుంటూ మొరగడం ప్రారంభించింది. ఒక జంతువుకు కలిగిన ఆవేదన ఆ దారిని వెళ్లే మనుషులకు కలగకపోవడం మన విద్యావ్యవస్థ, సంస్కృతి ఎటు వెళ్తుందో అని ప్రశ్నిస్తోంది.

**ఆధ్యాత్మిక మరియు దార్శనిక సందేశం:**

భారతీయ సనాతన ధర్మం వసుధైవ కుటుంబకం అని బోధిస్తుంది. అంటే ప్రపంచంలోని సమస్త జీవరాశి ఒకే కుటుంబం. మహాత్మా గాంధీ ఒక సందర్భంలో అన్నారు, ఒక దేశం యొక్క గొప్పతనాన్ని మరియు దాని నైతిక ప్రగతిని ఆ దేశంలో జంతువుల పట్ల చూపే ప్రవర్తనతో కొలవవచ్చు. మన ప్రాచీన గ్రంథాలు ప్రతి జీవిలోనూ పరమాత్మ ఉన్నాడని చెబితే, జైన మరియు బౌద్ధ మతాలు అహింస మరియు కరుణ ను పరమావధిగా ప్రకటించాయి. మనం సృష్టిలో శ్రేష్ఠులమని అహంకరిస్తాం. కానీ నిజమైన శ్రేష్ఠత అనేది అధికారం లేదా సంపదలో లేదు, అది ఎదుటి జీవి పట్ల చూపే దయలో ఉంది. జ్ఞానం అంటే కేవలం పుస్తకాలు చదవడం కాదు, ఎదుటివారి కష్టాన్ని గుర్తించే హృదయం కలిగి ఉండటం. జంతువులు ఈ ఆధ్యాత్మిక సత్యాన్ని ఎటువంటి ఉపన్యాసాలు లేకుండానే ఆచరించి చూపిస్తున్నాయి.

**మార్గం మరియు మార్పు:**

జంతువులు మనుషుల కంటే ఎక్కువ మానవత్వం చూపిస్తున్నాయా? అనే ప్రశ్నకు సమాధానం మన చేతుల్లోనే ఉంది. జంతువులు తమ స్వభావానికి అత్యంత నిజాయితీగా ఉంటాయి. అవి కపటం లేకుండా ప్రేమిస్తాయి, షరతులు లేకుండా సహాయం చేస్తాయి. వాటిలో కుట్రలు, కుతంత్రాలు ఉండవు. ఒక కుక్క తన యజమానిని ప్రేమించడానికి అతని ఆస్తిపాస్తులను చూడదు, కేవలం ఆత్మీయతను మాత్రమే చూస్తుంది. మానవులుగా మనకు ఒక ప్రత్యేక వరం ఉంది అదే స్వీయ-అవగాహన మరియు విచక్షణ. మనం ఎలా ఉండాలో ఎంచుకునే స్వేచ్ఛ మనకుంది. ఈ శక్తి మనకు గొప్ప బాధ్యతను ఇస్తుంది. జంతువుల నుండి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. నిస్వార్థమైన ప్రేమ, ప్రకృతితో మమేకమై జీవించడం మరియు తోటి జీవి పట్ల సహానుభూతి చూపడం వంటి గుణాలను మనం తిరిగి అలవరచుకోవాలి. మానవత్వం అనేది కేవలం మానవులకు మాత్రమే పరిమితమైన ఆస్తి కాదు. అది ఒక విశ్వవ్యాప్త శక్తి. ఎక్కడైతే ఒక కరుణా చర్య జరుగుతుందో, ఎక్కడైతే ఒక జీవి పట్ల దయ చూపబడుతుందో, అక్కడ మానవత్వం ప్రాణం పోసుకుంటుంది. మనం నిజంగా మానవులం అని పిలిపించుకోవాలంటే, మనలోని అహంకారాన్ని పక్కన పెట్టి, జంతువుల కళ్ళలో కనిపించే ఆ నిష్కల్మషమైన ప్రేమను అర్థం చేసుకోవాలి. మానవత్వం అనేది పుట్టుకతో వచ్చే హోదా కాదు, అది మనం ప్రతిరోజూ చేసే పనుల ద్వారా సంపాదించుకోవాల్సిన విలువ. జంతువులు మనకు ఈ నిత్య సత్యాన్ని గుర్తుచేస్తూనే ఉన్నాయి. మనం వినడానికి సిద్ధంగా ఉన్నామా?

# ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలి

**- దౌత్యమార్గాలరు కేంద్రం పరిశీలించాలి**

**- జమ్మూకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా**

**శ్రీనగర్, మార్చి 27( వెలుతురు):**



ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ దాడులను జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ యూసుఫ్ తరిగమి తీవ్రంగా ఖండించారు. ఈ సంఘర్షణను తక్షణమే నిలిపివేసి దౌత్య మార్గాల్లో పరిష్కారం కనుగొనాలని ఇద్దరూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఇరాన్ సర్వోన్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీతో పాటు ఇతరుల హత్యలను ప్రస్తావిస్తూ, యుద్ధ విధానాన్ని సమర్థించలేమని స్పష్టం చేశారు. పిల్లలు సహా పౌరుల ప్రాణనష్టం, యుద్ధ ప్రభావాలు అసహ్యకరమని ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల వెనుక ప్రకటించిన లక్ష్యాలపై ప్రశ్నలు లేవనెత్తిన అబ్దుల్లా, యుద్ధ ప్రభావాలు జమ్మూ కాశ్మీర్‌లో కూడా కనిపిస్తున్నాయని తెలిపారు. ఇరాన్‌లో కొంతమంది భారతీయులు చిక్కుకుపోయారని, పెట్రోల్ పంపుల వద్ద పొడవైన క్యూలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను ప్రభావితం చేసే అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీకి పూర్తి హక్కు ఉందని అన్నారు. ఇదే విషయంపై స్పందించిన మహమ్మద్ యూసుఫ్ తరిగమి, సంఘర్షణను ముగించడంలో కేంద్రం చురుకైన, నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. ఇరాన్‌తో భారతదేశానికి ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేస్తూ, దేశవ్యాప్తంగా యుద్ధ వ్యతిరేక స్వరాలు వినిపించాలని సూచించారు. పరిస్థితిని శాంతింపజేయడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# సిబిఐలో ఉద్యోగమంటూ టోకరా

**- మహిళను మోసం చేసి 55లక్షలు లాగిన దంపతులు**

**అన్నమయ్య, మార్చి 27( వెలుతురు):**

కిలాడీ దంపతుల మాయ మాటలు నమ్మి ఓ వివాహిత తీవ్రంగా నష్టపోయింది. ఆ దంపతులు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ వివాహితనుంచి ఏకంగా 55 లక్షల రూపాయలు దోచేశారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో వారి మోసం బయటపడింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అన్నమయ్య జిల్లా, పుంగనూరు మండలం వనమలదిన్నెకు చెందిన లావణ్య అనే విహితకు కొన్ని నెలల క్రితం పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో హేమప్రద అనే మహిళతో పరిచయం అయింది. కొద్దిరోజుల తర్వాత హేమప్రద తన భర్త అశోక్‌ను సీబీఐ అధికారి అంటూ లావణ్యకు పరిచయం చేసింది. ఈ నేపథ్యంలో అశోక్, హేమప్రదలు సీబీఐలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. లావణ్య వద్దనుంచి 10 లక్షల రూపాయల నగదు, 42 లక్షల రూపాయల చెక్కులు తీసుకున్నారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగం రాకపోవటంతో తాను మోసపోయానని లావణ్య గుర్తించింది. భార్యాభర్తలపై పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.

# తుంగభద్రలో మునిగి నలుగురు మృతి

**కర్నూలు, మార్చి 27( వెలుతురు):**

తుంగభద్ర నదిలో స్నానానికి దిగి నలుగురు మృతి చెందిన దుర్ఘటన శుక్రవారం కర్నూలు జిల్లా కోసిగి ఆర్డీఎస్ ఆనకట్ట వద్ద జరిగింది. పెండ్లి వేడుకలో పాల్గొనడానికి కర్నాటకలోని మాన్వికి చెందిన 15 మంది రెండు రోజుల క్రితం కందుకూరు గ్రామానికి వచ్చారు. వివాహం ముగిసిన తర్వాత ఈరోజు ఉదయం వారంతా సరదాగా తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. నదిలో దిగిన నలుగురు ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కేరళ అసెంబ్లీ ఎన్నికలపై ఇరాన్ యుద్ధం ప్రభావం...

**తిరువనంతపురం మార్చి 27( వెలుతురు):**

పశ్చిమాసియాలో గత నెల 28న మొదలైన యుద్ధం.. యావత్తు ప్రపంచాన్ని అల్లకల్లోలంగా మార్చేస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, ఇరాన్ ప్రతీకార చర్యలతో పశ్చిమాసియా రగలిపోతుంది. ఈ యుద్ధం కారణంగా చమురు ధరలు పైపైకి వెళ్తున్నాయి. ఇక, మన దేశంలోని ఎన్నికలపై కూడా ఈ యుద్ధ ప్రభావం పడుతోంది. ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుంచి కేరళకు వచ్చే వారి సంఖ్య తగ్గిపోనుంది. పశ్చిమ్ బెంగాల్, తమిళనాడు, కేరళ సహా ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు వచ్చే నెలలో పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే.దాదాపు నెల రోజులుగా ఇజ్రాయెల్- అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అయితే, ఈ సంఘర్షణ వచ్చే నెల భారత్‌లో జరగనున్న ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల పైనా ప్రభావం చూపనుంది. ముఖ్యంగా కేరళ అసెంబ్లీ ఎన్నికలపై దీని ఎఫెక్ట్ భారీగా పడే అవకాశం ఉంది. ఇది మొత్తం ఫలితాన్నే ఇది ప్రభావితం చేయకపోయినా... కొన్నిచోట్ల గెలుపోటములను నిర్దేశించొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమతున్నాయి. మొత్తం 140 స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 9న ఒకే దశలో ఎన్నికల పోలింగ్ జరగనుంది.గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లే భారతీయుల్లో కేరళ వాసులే అధికం. కేరళ మైగ్రేషన్ సర్వే గణాంకాల ప్రకారం.. పశ్చిమాసియాలో దాదాపు 22 లక్షలు మంది కేరళీయులు ఉన్నారు. వీరంతా ఎన్నికల సమయంలో ఓటు వేయడానికి సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్ సహా గల్ఫ్ దేశాల నుంచి సొంత రాష్ట్రానికి వస్తుంటారు. కొన్ని ప్రవాసీ గ్రూపులు వీరి కోసం ఛార్టర్డ్ విమానాలు



నడుపుతుంటాయి. ప్రస్తుతం కేరళ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈస్టర్, ఇతర పండగలు ఉండటంతో అక్కడ నుంచి వచ్చేవారి సంఖ్య భారీగా ఉంటుందని భావించారు.కానీ, యుద్ధం కారణంగా వారు స్వదేశానికి వచ్చేందుకు అనుకూలమైన పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పటి వరకూ వేలల్లోనే కేరళకు చేరుకున్నట్టు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈసారి గల్ఫ్ దేశాల నుంచి ఓటేయడానికి వచ్చేవారి సంఖ్య సగానికిపైగా తగ్గొచ్చని అంచనా వేస్తున్నారు. యూఏఈ కేరళ ముస్లిం కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు పుథుర్ రెహమాన్ మాట్లాడుతూ.. “ఎన్నికలప్పుడు మేము యూఏఈ నుంచి 8 చార్టర్డ్ విమానాలు ఏర్పాటుచేసేవాళ్లం. కానీ ఈసారి అలాంటి పరిస్థితి లేదు” అని అన్నారు. యుద్ధంతో విమాన ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితమయ్యాయి. వేలాదిగా విమానాలు రద్దుకావడం, దుబాయ్, అబుధాబి, దోహా వంటి చోట్ల తాత్కాలికంగా విమానాశ్రయాలను మూసివేశాయి. దీని ప్రభావం నార్త్ కేరళలోని మలప్పురం, కొజికోడ్, కాసరగడ్, పాలక్కాడ్, త్రిశూర్ జిల్లాల్లోని అసెంబ్లీ స్థానాల్లో ఉండనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమిలో కీలక పార్టీ అయిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్.. గల్ఫ్ దేశాల నుంచి ఓటర్లతో ఎక్కువ లబ్ధి పొందుతుంటుంది. దీనిపై ఐయూఎంఎల్ ప్రధాన కార్యదర్శి సయ్యిది మునావర్ అలీ సాహిబ్ థంగల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల కోసం చాలా మంది వచ్చే అవకాశం తక్కువగా ఉందని, అయినా వారిని రప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితిలో మార్పు రాకుంటే పోలింగ్ శాతం తగ్గుతుందని అన్నారు. యూఏఈలోనే కేరళ ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. యుద్ధం ఆగిపోయి సాధారణ పరిస్థితి నెలకున్నా విమాన ఛార్జీలు కూడా భారీగా పెరుగుతాయని కేఎంసీసీ యూఏఈ నేషనల్ కమిటీ జనరల్ సెక్రటెరీ అన్వర్ నాహా అన్నారు. ఇదిలా ఉండగా, మొత్తం పోలింగ్ శాతంపై ప్రవాసీ ఓటర్ల ప్రభావం స్వల్పంగానే ఉంటుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. నార్త్ కేరళలోని నియోజకవర్గాల్లోనే ప్రవాసీ ఓటర్ల అధిక సంఖ్యంలో ఉన్నప్పటికీ ఇవన్నీ భారీ మెజార్టీతో గెలిచే స్థానాలేనని, దీని ప్రభావం పరిమితమేనని అంటున్నారు


# సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ..

**90 శాతం ఆడ దూడలు పుట్టే ఛాన్స్**

**తిరువనంతపురం మార్చి 27( వెలుతురు):**

సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ సాయంతో దేశీయ జాతులకు చెందిన ఎద్దులతో సహా అధిక జన్యు యోగ్యత కలిగిన వాటి నుంచి వీర్యం సేకరించి, కేవలం ఆడ దూడలను మాత్రమే ఉత్పత్తి చేసేలా టెక్నాలజీతో అభివృద్ధి చేస్తున్నారు. ఈ విధానం మన తెలుగు రాష్ట్రాల్లోనూ అమల్లో ఉంది. ఇందుకోసం ప్రభుత్వం పలు రాయితీలను కూడా అందజేస్తోంది.

ఈ విధానంతో 10 శాతం పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయాలని ఏపీ లక్ష్యంగా పెట్టుకుంది. 90% వరకు కచ్చితత్వంతో కేవలం ఆడ దూడలను మాత్రమే ఉత్పత్తి చేసే లింగ నిర్ధారణ చేసిన వీర్యం విధానం భారత్ తీసుకొచ్చింది. ఈ వీర్యంతో పాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, మగ దూడల జనాభాను కూడా పరిమితం చేసే అవకాశం ఉంది. భారత్‌లో తొలిసారిగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద స్థాపించిన కేంద్రాలు.. దేశీయ పశు జాతుల లింగ నిర్ధారణ చేసిన వీర్యాన్ని విజయవంతంగా ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ కేంద్రాలను గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్‌లలో ఉన్న ఐదు ప్రభుత్వ వీర్య కేంద్రాలలో ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ‘ సెక్స్‌డ్ సెమెన్ టెక్నాలజీ ‘ ప్రస్తుతం అందుబాటులో ఉంది. దీని ద్వారా 90% పైగా ఆడ దూడలు పుట్టే అవకాశం ఉంటుంది. ఇందుకోసం ఏపీ, తెలంగాణ



ప్రభుత్వాలు పలు రాయితీలు అందిస్తున్నాయి. ఈ పద్ధతి ద్వారా రాష్ట్రంలో 10 శాతం పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ చేయాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ద్వారా ఈ పథకం అమలు చేస్తోంది. ‘స్వర్ణాంధ్ర 2047’ విజన్‌లో భాగంగా ఈ సాంకేతికతను భారీగా ప్రోత్సహిస్తోంది. ఈ పథకం కింద రైతులకు 70% వరకు రాయితీ లభిస్తుంది. ప్రైవేట్ మార్కెట్‌లో ఒక డోస్ సుమారు రూ. 500 – రూ. 1,300 ఉండగా.. ప్రభుత్వ రాయితీతో రైతులకు కేవలం రూ. 150 కే అందుబాటులో ఉంది.రైతులు తమ పశువులను ‘భారత్ పశుధన్’ యాప్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఈ సౌకర్యాన్ని పొందవచ్చు. 2026 నాటికి రాష్ట్రంలోని 10% పాడి పశువులకు ఈ పద్ధతిలో కృత్రిమ గర్భధారణ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.తెలంగాణలోనూ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద ఈ సాంకేతికత అందుబాటులో ఉంది. తెలంగాణలో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 50%- 70% వరకు రాయితీపై సెక్స్‌డ్ సెమెన్ డోసులను అందిస్తున్నారు. కరీంనగర్, కాసంపల్లి వంటి సెమెన్ స్టేషన్లను ఈ సాంకేతికతకు అనుగుణంగా ఆధునీకరించారు. ఈ సెమెన్ వాడటం వల్ల 90% ఆడ దూడలే పుడతాయని పశు సంవర్ధక శాఖ ధ్రువీకరించింది.పాడి రైతులకు ఉపయోగపడే పాడి పశువుల (ఆడ దూడల) సంఖ్య పెరుగుతుంది. అనవసరమైన మగ దూడల పోషణ భారం తగ్గుతుంది. అధిక దిగుబడినిచ్చే మేలుజాతి ఆవు/ గేదె దూడలను త్వరగా పెంపొందించవచ్చు. గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునేవారు. ఒక్కో డోస్ రూ. 1,500 పైనే ఉండేది. ఇప్పుడు మన దేశంలోనే తయారు చేస్తుండటం వల్ల ధరలు భారీగా తగ్గాయి.మీ పశువుకు సెక్స్‌డ్ సెమెన్ వేయాలని అనుకుంటే గ్రామంలోని పశు వైద్యుడిని లేదా గోపాలమిత్రను సంప్రదించాలి. దీనికోసం పశువుకు సంబంధించిన ఆధార్ వివరాలు అవసరమవుతాయి.

# భక్తుల తాకిడితో కిటకిట లాడుతున్న
# కరీంనగర్ మహాశక్తి అమ్మవారి ఆలయం

కరీంనగర్ వెలుతురు మార్చి 27:

- రామయ్య పెళ్లి వేడుకలకు వేలాదిగా తరలి వచ్చిన భక్త జన సందోహం
- భక్తులకు ఇబ్బంది లేకుండా చల్లని మంచి నీళ్లు, మజ్జిగను సరఫరా
- ఎండ నుండి ఉపశమనం కలిగేందుకు కూలర్లు ఏర్పాటు
- 25 వేల మంది భక్తులకు సరిపడా భోజనాలు, ప్రసాదాలు సిద్ధం చేసిన ఆలయ నిర్వాహకులు
- రామయ్య పెళ్లి వేడుకలకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్-అపర్ణ దంపతులు, కుటుంబ సభ్యులు
- వేద మంత్రోచ్చారణాల మధ్య అట్టహాసంగ కొనసాగుతున్న సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలు
- యగ్నోపవీతం మొదలు కన్యదానం, జీలకర్ర, బెల్లం, తాళిబొట్టు వరకు సీతమ్మ-రామయ్య పెళ్లి వేడుకలను వివరిస్తూ భక్తులను పరవశంలో ముంచెత్తుతున్న వేద పండితులు










# భక్తి శ్రద్ధలతో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం
# అన్నదాన సేవలో సమ్మిగౌడ్ ఫౌండేషన్

- సీతారాముల కల్యాణ మహోత్సవ అతిథిగా సమ్మిగౌడ్ చిలువేరు
- సర్పంచ్ ఉప్పలయ్య మాజీ సర్పంచ్ రావుల దంపతులు,
- అలరించిన ఆధ్యాత్మిక శోభ.. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు.




**కేసముద్రం వెలుతురు మార్చి 27:** కేసముద్రం మండల పరిధిలోని తాళ్లపూసపల్లి మరియు కాట్రపల్లి గ్రామాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల వివాహ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మిగౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**తాళ్లపూసపల్లిలో వైభవం:**

తాళ్లపూసపల్లిలో జరిగిన కల్యాణ వేడుకలో శ్రీరాముల వారి తరఫున బండారు యాకన్న-దేవేంద్ర దంపతులు, సీతాదేవి తరఫున రాచర్ల వీరన్న-మంజుల దంపతులు కన్యాదానం నిర్వహించారు. ఈ వేడుకలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నదాన సౌకర్యం కల్పించారు. అలాగే ఆంజనేయ స్వామి ఆలయానికి రంగుల (జశీశ్రీశీతీం) దాతలుగా రావుల రవిచందర్ రెడ్డి, నాళ్ళ వీరన్న తమ ఉదారతను చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి మల్లేష్, కట్టయ్య, ఉప్పలయ్య, గౌౖరె



వెంకన్న, బోయిని ఉప్పలయ్య, నాళ్ల శ్రీను, బండి శ్రీనివాస్, యాదగిరి, కలేరు వెంకన్న, శ్రవణ్, సురేందర్, శంకరయ్య, వంశీ, అల్లి అశోక్, వేణు, వెంకన్న, మల్లయ్య, శ్రీనివాస్, గోపయ్య, మురళీ తదితరులతో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


**కాట్రపల్లిలో ఆధ్యాత్మిక శోభ:**



అనంతరం కాట్రపల్లి గ్రామంలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకలో కూడా చిలువేరు సమ్మిగౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ కూడా రావుల విజయపాల్ రెడ్డి దంపతులతో కలిసి సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున మహాన్నదానశీ నిర్వహించారు. సర్పంచ్ సూరయ్యదంపతులు , ఉపసర్పంచ్ యాకన్న దంపతులు, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు

# వెలుతురు

cinema




## పెద్ది టీజర్ విడుదల చేసిన చిత్రబృందం

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'పెద్ది అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పాణంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే డైలాగు.. 'ఆటే నా పొగరు' అని హీరో చెప్పడం ఆకట్టుకుంటోంది . చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'పెద్ది' టీమ్ స్పెషల్ ట్రీట్ అందించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ భారీ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి మార్చి 27న సరికొత్త టీజర్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన మొదటి టీజర్‌లో చరణ్ క్రికెట్ ప్లేయర్‌గా కనిపించి ఆకట్టుకోగా, తాజా టీజర్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన మాస్ అవతార్‌లో దర్శనమిచ్చాడు. కుస్తీ పోటీలలో పాల్గొనే శక్తివంతమైన యోధుడిగా ఆయన కనిపించిన తీరు అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. భారీ దేహదారుఢ్యం, కఠినమైన చూపులు, రఫ్ లుక్ అన్నీ చరణ్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపిస్తున్నాయి. ఈ టీజర్ ద్వారా సినిమా నేపథ్యం, కథా గురించి కొంత క్లారిటీ వచ్చింది. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో స్థానిక క్రీడలు, ముఖ్యంగా కుస్తీ పోటీలు కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ ఫిజిక్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో ఆమె పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండబోతుందని సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'పెద్ది' సినిమా భారీ స్థాయిలో రూపొందుతోంది. కథ, టేకింగ్, మ్యూజిక్, యాక్షన్ అన్ని విభాగాల్లో ఈ చిత్రం కొత్త ప్రమాణాలు సృష్టించే అవకాశముందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇప్పటికే టీజర్‌తోనే భారీ బజ్ క్రియేట్ చేసిన 'పెద్ది', విడుదల తర్వాత బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.



## ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు

### నిర్మొహమాటంగా చెప్పి సాయిపల్లవి

దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.

## రామ్‌చరణ్‌కు పవన్ బర్త్‌డే విషెష్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చరణ్ వ్యక్తిత్వం, కృషి, విలువలను ప్రశంసిస్తూ పవన్ రాసిన సందేశం అభిమానులను ఎంతో ఆకట్టుకుంది. నటన పట్ల




అంకితభావంతో ప్రతి సినిమాను ఎంతో కష్టపడి పూర్తి చేసే చరణ్ నిబద్ధతను పవన్ ప్రత్యేకంగా కొనియాడారు. వృత్తి పరంగానే కాకుండా, వ్యక్తిగత జీవితంలోనూ చరణ్ ఉన్నతమైన విలువలను పాటిస్తాడని ఆయన పేర్కొన్నారు. కుటుంబ బంధాలకు ఇచ్చే ప్రాధాన్యత, పెద్దల పట్ల గౌరవం, తోటి నటులు మరియు సాంకేతిక నిపుణుల పట్ల చూపించే మర్యాద చరణ్‌ను ప్రత్యేక వ్యక్తిగా నిలబెడతాయని పవన్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చరణ్‌లోని ఆధ్యాత్మికత, దైవభక్తి ఆయనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చరణ్ మరెన్నో విజయాలు సాధించాలని, ఆయుష్షు, ఆరోగ్యం, ఆనందంతో జీవితాన్ని కొనసాగించాలని దేవుడిని ప్రార్థిస్తూ పవన్ కళ్యాణ్ తన శుభాకాంక్షలను ముగించారు.

## పవన్ తనయుడితో రామ్‌చరణ్

### బర్త్‌డే విషెస్ చెబుతూ అన్నాలెజ్నెవా పోస్ట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నేడు తన పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సినీ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తుండగా, సోషల్ మీడియా అంతా చరణ్ బర్త్‌డే పోస్టులతో నిండిపోయింది. ముఖ్యంగా మెగా ఫ్యామిలీ సభ్యులు షేర్ చేసిన ప్రత్యేక ఫోటోలు, సందేశాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇటీవల షూటింగ్ సమయంలో గాయపడినప్పటికీ, త్వరగా కోలుకుని మళ్లీ సెట్స్‌లోకి వచ్చి అభిమానులను కలవడం ఫ్యాన్స్‌కు రిలీఫ్ ఇచ్చింది. ఈ బర్త్‌డే సందర్భంగా ఒక అన్‌సీన్ ఫోటో సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా



నిలిచింది. పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజ్నెవా తన కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ తో కలిసి చరణ్ ఉన్న ఒక క్యూట్ ఫోటోను షేర్ చేస్తూ బర్త్‌డే విషెస్ తెలిపారు. 'మార్క్ మరియు మా కుటుంబం తరపున చరణ్ అన్నకు హ్యాపీ బర్త్‌డే' అంటూ ఆమె చేసిన పోస్ట్ అభిమానులను ఆకట్టుకుంది. ఆ ఫోటోలో చరణ్ పక్కన కూర్చుని మార్క్ ఫోన్ చూస్తుండగా, చరణ్ ఎంతో ప్రేమగా అతన్ని గమనిస్తున్న తీరు నెటిజన్లను ఫిదా చేసింది. సాధారణంగా పవన్ కళ్యాణ్ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు చాలా అరుదుగా బయటకు వస్తుంటాయి. అలాంటిది ఈ సందర్భంలో బయటకు రావడంతో మెగా ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## హ్యాపీ బర్త్డే చరణ్ బాబు - మెగాస్టార్ చిరంజీవి



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) మార్చ్ 27 :** తన కుమారుడు రామ్ చరణ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మెగాస్టార్ చిరంజీవి తన నట వారసుడిపై తనదైన శైలిలో ప్రశంసల జల్లు కురిపించారు. చరణ్ తో ఉన్న కొన్ని ఫోటోలను జత చేస్తూ... చరణ్ బాబు.. చిన్నప్పుడు నా చెయ్యి పట్టుకుని నడిచిన నువ్వు, ఇవాళ ఎంతోమందికి ప్రేరణగా మారడం నాకు ఎంతో గర్వంగా ఉంది. సినిమా, వ్యక్తిగత జీవితాన్ని నువ్వు సమతుల్యం చేసుకునే విధానం, కుటుంబం పట్ల చూపించే బాధ్యత, దేవునిపై నీకున్న నమ్మకం, నీ క్రమశిక్షణ, నీ విలువలు.... వీటిని చూసినప్పుడల్లా నీపై నా ప్రేమ, గౌరవం పెరుగుతూనే ఉంది. దేవుడి ఆశీర్వాదం, అభిమానుల ప్రేమతో నువ్వు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, నటుడు రామ్ చరణ్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'పెద్ది' చిత్రం యొక్క నిర్మాతలు, అతని పుట్టినరోజు సందర్భంగా 'పెద్ది పెహల్వాన్ గ్లింప్స్' అనే పేరుతో ఒక ప్రత్యేక గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో, సినిమాలో రామ్ చరణ్ కండలు తిరిగిన రెజ్లర్‌గా మారిన తీరును చూపించారు.


Chiranjeevi Konidela
@KChiruTweets
Follow

Charan Babu...❤️❤️❤️

From holding my hand as a child to becoming an inspiration to many today... You make me truly proud.

The way you balance cinema and personal life, your sense of responsibility towards family, your faith in God, discipline, and values... every time I see it, my love and admiration for you only grow stronger.

May God's blessings and fans' love always guide you towards greater heights.

Happy Birthday dear @AlwaysRamCharan 🤗💐




## భక్తి, భావోద్వేగాల మేళవింపుగా ఇరుముడి

భక్తి, బంధాలు, భావోద్వేగాలతోపాటు... రవితేజ శైలి మాస్ అంశాల మేళవింపుతోనూ రూపొందుతున్న చిత్రమే 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియ భవానీ శంకర్ కథానాయిక. బేబి నక్షత్ర, సాయికుమార్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణని పూర్తి చేసుకుందీ చిత్రం. ప్రస్తుతం హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్లు అనల్ అరసు, రియల్ సతీశ్ నేతృత్వంలో విభిన్నమైన పోరాట ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. తండ్రీకూతుళ్లుగా నటిస్తున్న రవితేజ, బేబి నక్షత్ర ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. అద్భుతమైన కథ, కాన్సెప్ట్‌తో కూడిన చిత్రమిది. అయ్యప్ప మాల నేపథ్యం, అందమైన కుటుంబం, భావోద్వేగాలతోపాటు యాక్షన్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తండ్రీ కూతుళ్ల బంధం ఈ సినిమాకి కీలకం. రవితేజ ఇప్పటివరకూ పోషించిన ప్రాతలతో పోలిస్తే ఇందులో మరింత ప్రత్యేకమైన పాత్రలో కనిపిస్తార'ని సినీ వర్గాలు చెప్పాయి. అజయ్ ఘోష్, రమేశ్ ఇందిర, శ్వాసిక, మీసాల లక్ష్మణ్, రాజ్‌కుమార్ సరిరెడ్డి, రమణ భార్గవ్, కిశోర్ కంచరపాలెం, కార్తీక్ అడుసుమిల్లి, మహేశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్, కూర్పు: ప్రవీణ్ పూడి.



# వడ్డెర సంఘాల ఏర్పాటు

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- మీడియాతో మంత్రి సవిత వెల్లడి



**అమరావతి,మార్చి27( వెలుతురు):**
నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారన్నారు. వడ్డెర్ల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం సంకల్పించారని మంత్రి సవిత వెల్లడించారు. కూటమితోనే వడ్డెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డె ఓబన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్ల కేటాయింపు, 50 శాతం సీనరేజీ మినహాయింపు చర్యలపై వడ్డెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వడ్డెర్లు పాలాభిషేకం చేశారు.

# ఒంటిమిట్టలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకుశ్రీకారం

- తలంబ్రాల ప్యాకింగ్ పనిలో మహిళలు






**ఒంటిమిట్ట, మార్చి 27( వెలుతురు):**
ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ శ్రీ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోల్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ధ్వజారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు శ్రీమతి ఎ. ప్రశాంతి, శ్రీ ఎ. శివప్రసాద్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఇకపోతే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం కోసం ఆలయంలో శుక్రవారం తలంబ్రాల ప్యాకింగ్‌ను టీటీడీ శాస్త్రోక్తంగా ప్రారంభించింది. ముత్యాల తలంబ్రాల ప్యాకింగ్ కార్యక్రమం శ్రీవారి సేవకులతో ప్రారంభించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా కల్యాణవేదిక వద్ద గల పిఏసి వద్దకు తీసుకొచ్చారు. శ్రీ సీతా రామ కళ్యాణం కోసం తలంబ్రాల తయారీకి అవసరమయ్యే పసుపు వినియోగించేందుకు మార్చి 25న పుసుపు దంచే కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడి హాలులో బియ్యం, పసుపు, నెయ్యి కలిపి తలంబ్రాలు తయారు చేస్తున్నారు. తలంబ్రాలతో పాటు ముత్యం, కంకణం ఉంచి 1.60 లక్షల ప్యాకెట్లను సిద్ధం చేస్తున్నారు. కడప, అన్నమయ్య జిల్లాల నుండి శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో సేవలందించేందుకు దాదాపు 600 మంది శ్రీవారి సేవకులు తలంబ్రాల ప్యాకెట్లను తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు శ్రీమతి ప్రశాంతి, శ్రీ శివప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం

- బాలరాముడిపై సూర్యకిరణాలతో తిలకం
- తిలకించి, పులకించిన భక్తజనం



**అయోధ్య,మార్చి 27( వెలుతురు):**
శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా అయోధ్యలోని భవ్య రామమందిరంలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 12:00 గంటలకు అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి నుదుటిపై సూర్య కిరణాలు తిలకంలా మెరిసిపోయాయి. సైన్స్, ఆధ్యాత్మికత కలబోతగా జరిగిన ఈ 'సూర్య తిలకం' వేడుకను చూసి లక్షలాది మంది భక్తులు పులకించి పోయారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ సూర్య తిలక వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12:00 గంటలకు ప్రారంభమై సుమారు కొన్ని నిమిషాల పాటు ఈ కాంతి తిలకం రామ్ లల్లాను ప్రకాశింపజేసింది. ఐఐటీ రూర్కీ శాస్త్రవేత్తల నేతృత్వంలో రూపొందించిన ఆప÷-టో-మెకానికల్ సిస్టమ్ ద్వారా సూర్య కిరణాలు నేరుగా విగ్రహంపై పడేలా ఎ÷-లాన్ చేశారు. ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంతో పాటు అయోధ్య అంతటా ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా భక్తులు ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించారు. సూర్య కిరణం రామ్ లల్లా నుదుటిపై పడగానే భక్తులు 'జై శ్రీరామ్' అంటూ చేసిన నినాదాలతో అయోధ్య నగరం మారుమోగిపోయింది. సూర్యవంశీయుడైన శ్రీరాముడికి సూర్యభగవానుడే స్వయంగా తిలకం దిద్దినట్లుగా ఉన్న ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ అద్భుతం భక్తులకు కనువిందు చేయడమే కాకుండా భారతీయ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ప్రతీకగా నిలిచింది.

# కూలిన కళ్యాణోత్సవ వేదిక

- ఎమ్మెల్యే వేములకు తృటిలో తప్పిన ప్రమాదం

**నల్లగొండ,మార్చి 27( వెలుతురు):**



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంకు తృటిలో ప్రమాదం తప్పింది. కేతేపల్లి మండలం బండపాలెంలో శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదిక అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని వెళ్లిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది. సీతారాముల కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇలాంటి సమయంలో వేదిక కూలడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ అపశృతి జరిగిందంటూ తీవ్రంగా విమర్శించారు.

## కోటనందూరులో కళ్యాణోత్సవం

**కోనసీమ,మార్చి 27( వెలుతురు):**
శ్రీరామనవమి పర్వదినాన కోటనందూరు మండలంలోని రామాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పి కొట్టంలోని సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సీతారాముల ఏకశిలా విగ్రహంతో మరో భద్రాద్రిగా పేరుగాంచిన ములగపూడి శ్రీ కోదండరామాలయంలో శుక్రవారం కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. శ్రీరామగిరిపై ఉన్న ఈ ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకొని ఉత్సవాన్ని కనులారా వీక్షించారు. ఐదు రోజులపాటు ఉత్సవాలు సాగనున్నాయని ఆలయ అధికారులు తెలిపారు.

## వైభవంగా సీతారామ కళ్యాణోత్సవం



**ఆదోని,మార్చి 27( వెలుతురు):**
శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆదోని పట్టణం విక్టోరియా పేటలో వెలసిన అతి పురాతనమైన శ్రీ రామ దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. పండితులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ఆలయ నిర్వాహకులు శ్రీ సీతారామ కల్యాణాన్ని జరిపించారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ సీతారామ రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

## తిరుమలలో సీతారాములకు స్నపన తిరుమంజనం



**తిరుమల,మార్చి 27( వెలుతురు):**



శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుమలలోని శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్ర స్వామి ఉత్సవమూర్తులకు, స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలోని ప్రత్యేక వేదికపై ఉత్సవ మూర్తులకు కన్నుల పండుగగా స్నపన తిరుమంజనం జరిగింది. తిరుమల పెద్ద జీయర్ స్వామి, టీటీడీ ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com